జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 11 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



# బాబు అదిరిపోయే స్కెచ్

- మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు.
- చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు.
- జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు
- అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్
- అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్.

**విజయవాడ**

ఏపీలో కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు. అందుకే చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. ఇప్పుడు తెలుగుదేశం విపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ఇన్చార్జిల నియామకం పై దృష్టి పెట్టింది. 11చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడంతో అక్కడ టిడిపి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేయాలని చూస్తోంది. ఇంకోవైపు జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. అయితే ఇక్కడ ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలపై దూకుడు ప్రదర్శించకుండా.. సమన్వయంతో వ్యవహరించే వారికి ఇన్చార్జులుగా నియమించాలని చూస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాలు తీసుకుంటోంది.జనసేన తో పాటు బిజెపి గెలిచిన చోట్ల వైసిపి క్యాడర్ పెద్ద ఎత్తున చేరింది. అయితే వారితో ఎన్నికల సమయంలో ఇబ్బందులు తప్పవు. అందుకే క్షేత్రస్థాయిలో బలమున్న టిడిపి క్యాడర్ను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే టిడిపి అధినేత చంద్రబాబు మంచి ఆలోచన చేశారు. అక్కడ జనసేన, బిజెపి ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే వారికి ఇంచార్జ్ పదవులు కట్టబెట్టనున్నారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో వర్మ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే అదే నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం పెద్ద ఎత్తున జనసేనలో చేరింది. వారు అప్పటి సీన్ క్రియేట్ చేసుకున్నారు. దానినే ప్రశ్నిస్తున్నారు వర్మ. అయితే అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్. అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకే ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే.. సమర్థవంతమైన నేతలకి అక్కడ బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు - మిగతా3లో



## నా కుమారులను రక్షించండి..
## మహిళ వినతి.. స్పందించిన పవన్

- ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు
- మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి
- కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లిన పవన్
- మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలి

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్..
# ఇది నా బాధ్యత



- కొత్త చెరువు జెడ్పీ హై స్కూల్ ఆధునిక దేవాలయం.. జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రం
- ఆడ బిడ్డల కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చా..
- రిజర్వేషన్‌లలో మహిళకు పెద్ద పీట వేశా
- నారా లోకేష్ విద్యా శాఖను ఏరికోరి మనస్ఫూర్తిగా తీసుకున్నారు
- ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేసే బాధ్యత తనది
- ఎవరైనా గంజాయి సాగు చేసినా అమ్మినా అదే వారికి చివరి రోజు
- గంజాయికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్

**పుట్టపర్తి**

రెండోసారి ఘనంగా మెగా పీటీఎం కార్యక్రమం జరుపుకోవడం ఒక చరిత్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్తచెరువు జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా పీటీఎం సమావేశంలో సీఎం పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు పాఠం చెప్పారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కొత్త చెరువు జెడ్పీ హై స్కూల్ ఆధునిక దేవాలయమని.. జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రమని చెప్పుకొచ్చారు. ఇక్కడ చదుకున్న పూర్వ విద్యార్థులు తమ వంతుగా పాఠశాలను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. 'నా టీచర్‌ను ఎప్పుడూ మరిచిపోలేదు. 1978లో నేను ఎమ్మెల్యే అయ్యాను. రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ఏనాడు పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్లలేదు. నారా లోకేష్ చదువు బాధ్యతను నా సతీమణి తీసుకుంది' అని తెలిపారు. ఆడ బిడ్డల కోసం ఎన్నో - మిగతా3లో



## 100 ఏళ్లైనా.. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయడం సాధ్యం కాదు

- ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది
- వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు
- అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదు
- 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు.
- మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్



## సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతా

- 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారుగా..
- నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదు
- రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదు
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య



## గుండెపోటు భయాలు.. ఆ ఒక్క ఆస్పత్రికే వేలమంది క్యూ!

- కర్ణాటక హసన్ జిల్లాలో 40 రోజుల వ్యవధిలో 23 మంది మరణించారు.
- దేశంలో నిత్యం ఏదో ఒక మూల హఠాన్మరణం ఘటన చోటు చేసుకుంటోంది
- హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్టులతోనే వాళ్లు చనిపోతున్నారని డాక్టర్లు సైతం నిర్ధారిస్తున్నారు



## ఆ విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల్లో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్

- మంత్రి నారాయణ
- ఐఐటీ, నీట్‌లో అతి కొద్దిమార్కుల తేడాతో సీట్లు సాధించలేకపోయిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్
- ఈ ఏడాది 80 మంది విద్యార్థులకు కోచింగ్
- శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం

# చంద్రబాబు.. ఇంక మీ డ్రామాలు ఆపండి

- మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా రాతలు రాయడానికి, మాట్లాడటానికి సిగ్గు ఉండాలి?.
- చంద్రబాబు.. రైతులకు నిజంగా మీరు మేలు చేస్తే.. మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు?
- మీకు కొమ్ముకాస్తున్న ఎల్లోమీడియా మరింతగా దిగజారిపోయారు
- 2.2లక్షల ఎకరాల్లో 6.5 లక్షల టన్నుల పంట, 76 వేల రైతు కుటుంబాలకు చెందిన సమస్య ఇది
- గత 2 నెలలుగా మామిడి తోటల్లోనూ, ర్యాంపులవద్దా, ఫ్యాక్టరీల ముందు, పండిన పంటను కొనేవాడులేక రైతులు పారబోస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్



**తాడేపల్లి**

రైతుల పక్షాన మేము నిలబడితే ఎల్లో మీడియా దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఏంటి? ఈ ఆంక్షలు ఎందుకు? అని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా రాతలు రాయడానికి, మాట్లాడటానికి సిగ్గు ఉండాలి?. చంద్రబాబు.. రైతులకు నిజంగా మీరు మేలు చేస్తే.. మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నిన్నటి బంగారుపాళ్యం పర్యటనపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా రైతుల విషయమై.. - మిగతా3లో



## ఈ టైంలో సవరణ ఎందుకు..

- బీహార్ ఓటర్ల జాబితా కేసులో సుప్రీం ప్రశ్న
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా జరుగుతున్న విషయాన్ని అంగీకరిస్తున్నామని, కానీ ఎన్నికలకు ముందే ఎందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నారు
- ఓటర్ల జాబితా నుంచి పేర్లు కోల్పోయిన వారికి.. తమ పేర్లను జోడించేందుకు సమయం ఉండదు

# కార్మికులకు వేతనాలు వెంటనే అందజేయాలి

కంచికచర్ల, జూలై 10 (ప్రజాజ్యోతి) రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి చెందిన గ్రామీణ రక్షిత నీటి సరఫరా పథకం మెయింటెనెన్స్ పనులలో గత రెండు మూడు దశాబ్దాలుగా పనిచేయుచున్న కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్లు నెలలు తరబడి ఇబ్బందులకు గురి చేస్తున్నప్పుడు చట్ట ప్రకారం ప్రిన్సిపల్ ఎంప్లాయర్ గా ఉన్న డిపార్ట్మెంట్ అధికారులు బాధ్యత వహించి తక్షణమే కార్మికులకు వేతనాలు ఇచ్చి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్, సి పి డబ్ల్యూ ఎస్ మెయింటినెన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. గత మూడు మాసాలుగా వేతనాలు లేక కుటుంబాలు గడవక కార్మికులు గురువారం కంచికచర్ల సెక్షన్ ఆఫీస్ వద్ద నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సిహెచ్ కోటేశ్వరరావు సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగాలలో శాశ్వత పని స్వభావం కలిగిన పనులలో కాంట్రాక్ట్ లేబర్ విధానాన్ని అమలు పరచకూడదు. ఈ పద్ధతి కింద పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని చట్టాలు నిర్దేశిస్తున్న ఏమాత్రం ఖాతరు చేయకుండా ప్రభుత్వాలు ఆ విధానాన్ని కొనసాగిస్తూ కాంట్రాక్టర్లకు లాభాలు చేకూరుతున్నాయని, కార్మికులకు కష్టాలు కలిగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. బత్తినపాడు, కంచికచర్ల స్కీములలో పనిచేయుచున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు బకాయి పెట్టడం అత్యంత దారుణమని ఇప్పటికైనా డిపార్ట్మెంట్ అధికారులు చట్ట పరిధిలో తమ అధికారాలను ఉపయోగించి కాంట్రాక్టర్ల బిల్లుల నుండి వర్కర్ల వేతనాలకు చెందిన మొత్తాలను డ్రా చేసి సత్వరమే వేతనాలు ఇచ్చి కార్మికులను ఆకలి వెతలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి నరసింహారావు స్థానిక యూనియన్ నాయకులు ప్రసాద్, బోడియ్య, సువర్ణ కుమార్, జీవన్, రాజు, ఎలమందరావు తదితరులు పాల్గొన్నారు.




# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**వినియోగదారులు సహకరించాలని ఒక ప్రకటనలో తెలిపిన కె. రవికుమార్.**

**పోడూరు, జులై 10,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పోడూరు మండల పరిధి లోని 33/11 పెనుమదం సబ్ స్టేషన్ నందు పెనుమదం లోకల్ ఫీడర్ మరియు వాటర్ వర్క్స్ ఫీడర్ లైన్ల పై మరమ్మత్తులు, చెట్లు కొమ్మలు తొలగించడం కారణం చేత మండలంలోని పెనుమదం, అప్పన్న చెరువు, రాజులగరువు గ్రామాలకు ది.11.07.2025 న ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, ప్రజలు సహకరించాలని నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. మధుకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కోన ప్రభాకరరావు విగ్రహాన్ని తిరిగి పాత బస్టాండ్‌లోనే పెట్టాలి:

**కోన రఘుపతి**



**బాపట్ల జూలై 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మాజీ గవర్నర్, ప్రజానాయకుడు స్వర్గీయ కోన ప్రభాకరరావు 109వ జయంతిని పురస్కరించుకొని బాపట్ల పాత బస్టాండ్ వద్ద విగ్రహ పునఃప్రతిష్ఠన కోసం అతివిశాలంగా కోన అభిమాన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ కోన ప్రభాకర్ రావు విగ్రహాన్ని తాత్కాలికంగా ఎక్కడ నుంచి తొలగించామో అక్కడికే తిరిగి ప్రతిష్ఠించాలి. ఎవరి మాట వినే ప్రసక్తే లేదు. అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు సిద్ధం. గతంలో అన్ని పార్టీలతో కలిసి అఖిలపక్షం తీర్మానం చేశాం. కానీ ప్రస్తుతం పాలకులు దాన్ని లెక్క చేయడం లేదు,అని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్ల చరిత్రను పుస్తకంగా రాస్తే సగం కోన ప్రభాకర్ రావు గురించే ఉంటుంది. రక్షిత మంచినీరు, విద్యావ్యవస్థ, సివిల్ సప్లైలు ఇవన్నీ ఆయన చిరస్మరణీయ కృషి ఫలితమే. ఆయన విగ్రహాన్ని స్థాపించడంలో ఎవరు క్రెడిట్ తీసుకున్నా పర్వాలేదు, కానీ విగ్రహం మాత్రం పాత ప్లేస్ లోనే పున ప్రతిష్ట చేయాలి. రాబోయే రోజుల్లో ఇది ఉద్యమంగా మారుతుంది, అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోన అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం కోన ప్రభాకర్ రావు జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు కోనా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుంచి జీవిత భవిష్యత్తుకు బాటలు





రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం జిల్లేడు బుడకల మరియు కప్పట్రాళ్ల గ్రమాల నందు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 2. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయు లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బుజ్జమ్మ,కప్పట్రాళ్ల గ్రామానికి విచ్చేసిన ఈగల్ ఐజి ఆర్కే రవికృష్ణ ,ఐపీఎస్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్, డి.ఎస్.పి వెంకటరామయ్య,గార్లకి శాలువాతో సన్మానించిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ల బుజ్జమ్మ ,మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉపాధ్యాయులు బోధించే క్లాసులను శ్రద్ధగా విని బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు.చెడు అలవాట్ల కు దూరంగా ఉండి జీవిత గమ్యానికి ఒక గోల్ పెట్టుకొని ఆ దిశగా చదువులో రాణించాలన్నారు.తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల శ్రద్ధ వహించి,చెడు అలవాట్ల వైపు వెళ్ళకుండా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా బైక్స్,మొబైలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్లు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పీటీయం.


**పిటియం టీచర్స్ కు పేరెంట్స్ కు ఒక వారధిలా పని చేస్తుంది. సర్పంచ్ రాజేంద్రప్రసాద్.**



**పోడూరు, జులై 10, ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే వెంకట్ ).** విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ వారధిగా ఉపయోగ పడుతుందని వద్దిపర్రు సర్పంచ్ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినులు ప్రదర్శించిన తల్లికి వందనం స్కిట్ పలువురి ప్రశంసలు అందుకుందన్నారు.అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు, ప్రోగ్రాం విట్నెస్ బి.మనీషా, యం.పి.టీ.సి విప్పర్తి శారద, వైస్ సర్పంచ్ కె.లోహితా దాసు,యస్ యంసి చైర్మన్ బొంతు వీరాంజనేయులు, టిడిపి మండల కార్యదర్శి శీలం వాసు, కె.చిన్ని, దాత వడ్లపాటి మోహన్ రంగ, రిటైర్డ్ టీచర్ చినరామారావు, జి. ఆంజనేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల టీచర్‌కు వ్యక్తిగతంగా వేతనం పాఠశాల అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకుంటానన్న బాపట్ల ఎమ్మెల్యే

**బాపట్ల జూలై 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి పనిచేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.విద్యార్థుల నుంచి వచ్చిన వినతులపై స్పందించిన ఎమ్మెల్యే, స్కూల్‌కి క్రీడల టీచర్ అవసరమని అడిగిన విద్యార్థికి తాను నెలకు 20,000 వేల రూపాయలు సొంతంగా ఖర్చు పెరగడంతో క్లాస్‌రూములు పెంచేందుకు స్థలం అవసరమని స్కూల్ యాజమాన్యం అడగగా, త్వరలో సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మత్తుపదార్థాలు, సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు విద్యార్థులు బానిసలవకుండా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే, తల్లిదండ్రులు పిల్లల చదువుపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు పి4,2.0 కింద పరిష్కరిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే నరేంద్ర వర్మను హర్షధ్వానాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖకు సంబంధించిన అధికారులు కూటమి నాయకులు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# అనంతగిరి పెద్దూరు మండల పరిషత్అదర్స్ పాఠశాల యందు ఘనంగా తల్లి.దండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం.





**అనంతగిరి మండలం జూలై 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో పిల్లలభవిష్యత్తునుదృష్టిలో పెట్టుకుని.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తల్లిదండ్రులు. ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పిల్లల బాగుకు భవిష్యత్తు కోసం బడివైపు అడుగు అను కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనంతగిరి పెద్దూరు మండల పరిషత్ అదర్సప్రాథమిక పాఠశాల యందు గురువారం నాడు పాఠశాల హెచ్ఎం కే. కుమారి పాఠశాల విద్యా కమిటీ కమిటీ చైర్మన్ మోష్యరంజిత్అధ్యక్షతన విద్యార్థిని.విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హెచ్.ఎం కుమారి మాట్లాడుతూ పిల్లలభవిష్యత్తునుదృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందకరమైన విషయమని తల్లిదండ్రులు వారి వారి బిడ్డలను సమయానికి బడికి పంపించే విధంగా చర్యలు తీసుకోవలసిన బాధ్యతఎంతైనా ఉందని. పిల్లలపట్లనిర్లక్ష్యం చేస్తే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్.ఎం కుమారి తల్లిదండ్రులకుగుర్తు చేశారు. అదేవిధంగా విద్యా కమిటీ చైర్మన్ రంజిత్ మాట్లాడుతూ మనబడి.మన పిల్లలు. మన ఉపాధ్యాయులు మన గ్రామం అనే ఆలోచనతో పిల్లలను బాగా చదివించాలని. పిల్లలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పిల్లలకు కొంత వయసు వచ్చాక చెడుఅలవాట్లకు లోనై అక్రమార్గంలో నడుస్తారని చైర్మన్ అన్నారు. భవిష్యత్తులో పిల్లలు ఇటువంటి చెడుమార్గాల వైపు వెళ్లకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రుల సమావేశానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. పాఠశాలలో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని త్వరలో వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సమావేశంలో హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థిని. విద్యార్థి తల్లిదండ్రులు రాజు. ఈశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో సుమారు 160. మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని ఉపాధ్యాయులు మరింత మెరుగైనవిద్యా బోధనలు అందించాలని తెలుగు పాఠ్యపుస్తకాలు చదవడంలో పిల్లలు కాస్త వెనకంజలో ఉన్నట్లుగుర్తుచేస్తూ ఇటువంటి ఇబ్బందులు లేకుండ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సమావేశంలోకోరారు. అనంతరం పాఠశాల వర్ణంలో పాఠశాల హెచ్ఎం. విద్యా కమిటీకమిటీ చైర్మన్ . వైస్ చైర్మన్. పిల్లలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందినవారికి స్థానిక నాయకులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మగవారికి కూడా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే. శ్రీరాములు కే. నర్సింగ్ రావు ఆర్.పార్వతి. స్థానిక పెద్దలు. నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుమ్మ కోట రెసిడెన్షియల్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



**అంతరి మండలం జులై 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో గుమ్మకోట పంచాయతీ కేంద్రంలోరెసిడెన్షియల్ పాఠశాల యందు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులతల్లిదండ్రులసమావేశం గురువారం జరిగింది ముఖ్య అతిథులుగాగ్రామ సర్పంచ్అప్పారావు.మండల ప్రధాన కార్యదర్శి భీమరాజు.విద్యా కమిటీ చైర్మన్. పాల్గొని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్య సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగా ఉందని. పిల్లలు గురువులకు.పాఠశాలకు. గ్రామానికి మంచి పేరు తెచ్చేలా అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు. పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు.. ఇంక మీ డ్రామాలు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ప్రభుత్వానికి సూటిగా పలు ప్రశ్నలు సంధించారు. ఇదే సమయంలో పిచ్చి రాతలు రాసిన పచ్చ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

1.చంద్రబాబు.. మీరు, మీ ఈనాడు, మీ ఆంధ్రజ్యోతి, మీ టీవీ-5లు సహా మీకు కొమ్ముకాస్తున్న ఎల్లోమీడియా మరింతగా దిగజారిపోయారు. నిన్న బంగారుపాళ్యంలో రైతులకు సంఘీభావంగా నా పర్యటనకు, మీరు ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందలమందిని నోటీసులతో నిర్బంధించినా, అణచివేతకు దిగినా, చివరకు లాఠీఛార్జి చేసినా, వెరవక వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా, తమగోడు చాటుతూ హాజరయ్యారు. ప్రభుత్వ తీరుపట్ల రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రం మొత్తం చూసింది. ఇదే సందర్భంలో కొంతమంది రైతులు, తమకు తీవ్ర నష్టం వచ్చినా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని, ఈ దేశం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో రోడ్లపై మామిడికాయలు వేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది నేరమన్నట్టుగా, రైతులను, వారి తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని పట్టుకుని రౌడీషీటర్లుగానూ, అసాంఘిక శక్తులుగానూ, దొంగలుగానూ చిత్రీకరిస్తూ వ్యాఖ్యానాలు చేస్తూ, మరోవైపు వక్రీకరిస్తూ తప్పుడు రాతలు మీ ఈనాడులో, మీ ఎల్లోమీడియాలో రాయించడం మీకే చెల్లింది. తప్పుడు వక్రీకరణలతో ఇలా మాట్లాడ్డం వ్యవసాయం పట్ల, రైతు సమస్యల పట్ల మీకు, మీ ప్రభుత్వానికి, మిమ్మల్ని భుజానమోస్తున్న మీ ఎల్లోమీడియాకు ఉన్న తేలికతనానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టుగా, సంబరాలు చేసుకుంటున్నట్టుగా మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఏమైనా ఉంటుందా? చంద్రబాబుగారు మీరు పాలకుడని చెప్పుకోవడానికి మీకు సిగ్గు ఉండాలి? పత్రికలు, టీవీలు అని చెప్పుకోవడానికి మీ ఎల్లోమీడియాకు సిగ్గు ఉండాలి?

2. 2.2లక్షల ఎకరాల్లో 6.5 లక్షల టన్నుల పంట, 76 వేల రైతు కుటుంబాలకు చెందిన సమస్య ఇది. గత 2 నెలలుగా మామిడి తోటల్లోనూ, ర్యాంపులవద్దా, ఫ్యాక్టరీల ముందు, పండిన పంటను కొనేవాడులేక రైతులు పారబోస్తున్నారు. ఇలాంటి ఘటనలకు మనమంతా సాక్షులమే. మరి వీళ్లంతా మీ కంటికి రౌడీలు, దొంగలు, అసాంఘిక శక్తులు మాదిరిగానే కనిపిస్తున్నారా? కష్టాల్లో ఉన్న రైతులకు చేదోడుగా మీరు ఉండకపోగా, ఒక బాధ్యత గల ప్రతిపక్షంగా మేం రైతుల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నంచేస్తే, ఆ కార్యక్రమంపై మీరు చేస్తున్న వెకిలి వ్యాఖ్యలు, రాస్తున్న వెకిలి రాతలు, వక్రీకరణలను ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

3. మీ సిద్ధాంతం ప్రకారం చూస్తే ఇకపై రాష్ట్రంలో తమకు అన్యాయం జరిగిందని రోడ్డెక్కే ప్రతి రైతూ, ప్రతి యువకుడూ, ప్రతి నిరుద్యోగి, ప్రతి మహిళా, ప్రతి ఉద్యోగీ, వారికి అండగా నిలబడేవాళ్లంతా మీదృష్టిలో రౌడీలు, అసాంఘిక శక్తులు, దొంగలు... అంతేకదా చంద్రబాబుగారూ..! అంతేకాదు, అసలు వీరికి ఏ ఒక్కసమస్యాలేదని, అన్ని



హామీలూ మీరు తీర్చేశారని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అందుకొని ఆనందంతో వీరంతా కేరింతలు కొడుతున్నారనే కదా మీ వక్రభాష్యం. తమకు ధరలేదని ఆందోళన చేసిన మిర్చి రైతులు, ధాన్యం రైతులు, కోకో రైతులు, పొగాకు రైతులు.. వీళ్లందరూ బాగున్నారని, మంచి రేట్లు వచ్చినా, వీళ్లందరూ అసాంఘిక శక్తులు కాబట్టి వీరు రోడ్లు ఎక్కారనేగా మీ ఉద్దేశం. ఇదేం పద్ధతి, ఇదేం విధానం చంద్రబాబుగారూ..?

4. మామిడి రైతులు కష్టాల్లో లేకపోతే, రైతులు పంటను తెగనమ్ముకోకపోతే, మీరు ఎంతమేర అమలు చేశారన్న విషయం పక్కనపెడితే, కిలోకు రూ.4లు ప్రభుత్వం నుంచి ఇస్తామన్న ప్రకటన ఎందుకు చేశారు? ఫ్యాక్టరీలు కిలో రూ.8ల చొప్పున కొనుగోలు చేయాలని దొంగ ఆదేశాలైనా ఎందుకు జారీచేశారు? కర్ణాటకలో కిలో రూ.16ల చొప్పున కనీస ధరకు కొనుగోలుచేస్తామని కేంద్ర ప్రభుత్వం, మీ ఎన్డీయేలోనే ఉన్న జేడీఎస్ పార్టీ నాయకుడు కుమారస్వామికి లేఖ ఎందుకు రాసింది? బంగారుపాళ్యంలో నా పర్యటన కార్యక్రమం ఖరారుకాగానే మీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఎందుకు ఢిల్లీకి పంపారు?. దాని అర్థం రైతులు నష్టపోతున్నట్టే కదా? మరి రైతులు నష్టపోయినట్టు ఓవైపు మీరు అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని రైతుల పక్షంగా మేం ఎత్తిచూపితే మళ్లీ ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఏంటి? ఈ ఆంక్షలు ఎందుకు?

### ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఆగ్రహాన్ని రాష్ట్రం మొత్తం చూసింది: వైఎస్ జగన్

5. వైయస్సార్‌సీపీ హయాంలో రైతులకు ఏరోజు ఇలాంటి కష్టం రాలేదు. గతేడాది కూడా కిలో మామిడికి రూ.25-29ల ధర వచ్చింది. మరి మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎందుకు ధరలు పడిపోయాయి? ప్రతి ఏటా మే 10-15తేదీల మధ్య తెరవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను, ఈ ఏడాది ఆ సమయానికి ఎందుకు తెరవలేదు? ఒక నెలరోజులు ఆలస్యంగా ఎందుకు తెరిచారు? అవికూడా కొన్ని మాత్రమే ఎందుకు తెరిచారు? సకాలానికి ఫ్యాక్టరీలు తెరవకపోయినా చంద్రబాబుగారూ మీరు ఎందుకు పట్టించుకోలేదు, ఒకేసారి సరుకు వచ్చేలా చేయడంద్వారా ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కలిగించినట్టు కాదా? మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు%[illegible]% ఇలా మీవాళ్లకు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఇదంతా చేయడంలేదంటారా? మీరు ఇస్తానన్న రూ.4లు ఎంతమంది రైతులకు ఇచ్చారు? ఎంతమంది రైతులకు రూ.8ల చొప్పున ఫ్యాక్టరీలు చెల్లించాయి? ఇదికూడా నిరుడు సంవత్సరం వైయస్సార్‌సీపీ పాలనతో పోలిస్తే ఎక్కడ రూ.29ల రేటు, ఎక్కడ ఈరోజు అమ్ముకుంటున్న రూ.2.5/3లు కేజీకి. దీన్ని నిలదీసే కార్యక్రమాన్ని ప్రతిపక్షనేతగా, రైతుల పక్షాన నిన్న బంగారుపాళ్యంలో నేను చేస్తే, మీ దగ్గర సమాధానాలు లేక రైతులు మీద, మామీద తప్పుడు మాటలు మాట్లాడతారా? తప్పుడు వక్రీకరణ రాతలు రాస్తారా?

6. చంద్రబాబుగారూ.. మీరు వచ్చిన తర్వాత వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, ఉల్లి, చీనీ, కోకో, పొగాకు, చివరకు మామిడి%[illegible]% ఇలా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదన్నది వాస్తవం కాదా? గట్టిగా ప్రశ్నిస్తే, డ్రామాలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మిర్చిరైతులకు ధరలు రావడంలేదని గగ్గోలు పెడితే, కేంద్రంచేత కొనిపిస్తానంటూ డ్రామా చేశారు. చివరకు ఒక్క కిలో అయినా కొన్నారా? ఒక్క రూపాయి అయినా ఖర్చుపెట్టారా? టొబాకో రైతులు ఆందోళన చేస్తే, ఇంకో డ్రామా చేస్తూ, ప్రకటనలు చేయిస్తున్నారు. చిత్తశుద్ధితో మీరు వ్యవహరించారా?

7. మా ప్రభుత్వం ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలు కాక ఇతర పంటల కొనుగోలు విషయంలో రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టి రూ.7,800 కోట్లు ఖర్చు చేశాం. రైతులు నష్టపోతున్నా మీరెందుకు ఆ పనిచేయడం లేదు? ఏ పంటకు ఏ ధర ఉందనే దానిపై ఆర్బీకేల్లో రియల్ టైం మానిటరింగ్ చేసే %[illegible]% ఏమైంది?

8. గత ఏడాది మీరు ఇస్తానన్న రైతు భరోసా రూ.20వేలు ఇవ్వలేదు, జూన్ 21 ఇస్తానని చెప్పి, జులై రెండోవారం అవుతున్నా ఇప్పటికీ, ఈ ఏడాదికూడా దాని గురించి ప్రస్తావించడంలేదు. సీజన్ మొదలై వారాలు గడుస్తున్నా పరిస్థితి అగమ్యగోచరమే. మా హయాంలో మే నెల చివరికల్లా రైతులకు పెట్టుబడి సహాయం వారి చేతికి అందేది.

9. వరదలు వచ్చినా, కరువులు వచ్చినా సమయానికే సీజన్ ముగిసేలోగా ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చే మా విధానాన్ని గాలికి వదిలేశారు. ఉచిత పంటలబీమాను పూర్తిగా ఎత్తేశారు, ఆర్బీకేలను, ఇ-క్రాప్ విధానాన్ని, గ్రామంలోనే నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు సప్లై చేసే వ్యవస్థను, విత్తనం నుంచి పంటల కొనుగోలు వరకూ రైతును చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థను నిర్వీర్యం చేశారు. టెస్టింగ్ ల్యాబ్స్‌ను నాశనం చేస్తున్నారు. ఇలా ప్రతిదశలోనూ రైతుకు తోడుగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారు. వీటిని ప్రశ్నిస్తే, మీ వైఫల్యాలను ఎత్తిచూపితే మాపైన, ఆందోళన చేస్తున్న రైతులపైనా అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోండి చంద్రబాబుగారూ..! రైతులకు తోడుగా నిలబడే కార్యక్రమాలు చేయండి.

# వేమిరెడ్డికి కలిసి రాని రాజకీయాలు

**నెల్లూరు :** నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. ఆయన రాజకీయాల్లోకి రాకముందు నుంచి స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు జిల్లాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ఆరోగ్యం విషయంలో కూడా ప్రజలకు అండగా నిలిచే కుటుంబంగా పేరు తెచ్చుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు, చేసిన పనులు ఆయనకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే బద్నాం అవుతుంది. రాజకీయాల్లోకి వస్తే అంతే. ఎంత సేవ చేసినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వేమిరెడ్డి కాదు.. ఎంతటి వారికైనా విమర్శలు తప్పవు.అలాంటి పరిస్థితుల్లోనే ప్రస్తుతం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఉంది. రాజకీయాల్లోకి రాకముందు నెల్లూరు జిల్లాకు మాత్రమే వీరు సుపరిచితం. ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం, చేయి చాచిన వారికి లేదనకుండా గుప్త దానాలు చేయడం వేమిరెడ్డి కుటుంబానికి అలవాటు. అలాంటిది సహజంగానే డబ్బు ఎక్కువై, సేవా నిరతితో జనానికి దగ్గర కావడంతో రాజకీయాల్లోకి రావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్ష తొలుత వైసీపీ నెరవేర్చింది. ఆర్థికంగా బలవంతుడైన, సామాజికవర్గంగా శక్తివంతుడైన వేమిరెడ్డిని తొలుత వైసీపీ గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా చేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందుకు వేమిరెడ్డికి రాజకీయాలపై మరింత మక్కువ పెరిగింది.నెల్లూరు జిల్లాపై తన దైన ముద్ర ఉండాలని, తాను శాసించాలని భావించారు. అందుకే కొన్ని సీట్లు ఆశించారు. కానీ జగన్ మాత్రం అందుకు అంగీకరించలేదు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లారు. నిజానికి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బలమైన నేత టీడీపీ నేత ఎవరూ లేరు. నెల్లూరు జిల్లా వైసీపీ?కి కంచుకోట కావడంతో ఆ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవడం కష్టంగా మారింది. 2024 ఎన్నికలకు ముందు వరకూ నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పార్టీ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తాను మరోసారి సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పడంతో పార్లమెంటు అభ్యర్థి కోసం టీడీపీకి పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి రాక పార్టీకి ప్లస్ అయింది.టీడీపీలోకి వస్తూనే తాను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడిగా పోటీ చేశారు. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ సూపర్ విక్టరీని సాధించింది. ఇద్దరూ గెలిచారు. అప్పటి నుంచి వేమిరెడ్డి కుటుంబంపై వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లే కుటుంబం వీధిలోకి రావడానికి రాజకీయాలే కారణమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఉంటే ప్రత్యర్థులు వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడరు. రాజకీయాలు ఒక బురద అని తెలిసి కూడా అందులో కాలు మోపడమే వేమిరెడ్డి కుటుంబం చేసిన తప్పులా కనిపిస్తుంది. మరి ఆ బురదను కడుక్కోవాలే తప్ప మరేమీ చేయలేని పరిస్థితి ఎవరికైనా ఉంటుంది.

# జగన్ పర్యటనలు ఎలా మారుతున్నాయి

**తిరుపతి :** వైసీపీ అధినేత జగన్ పర్యటనలు అంటేనే టెన్షన్ మధ్య సాగుతున్నాయి. నిజానికి ఇది కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు స్థానిక పోలీసులకు కూడా తలనొప్పిగా తయారయింది. జగన్ జిల్లాలకు వస్తున్నారంటే పోలీసులతో పాటు సిబ్బంది కూడా భయపడిపోతున్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని హెచ్చరికలుచేసినా బేఖాతరు చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ వివిధ వర్గాల సమస్యలపై జిల్లాలను పర్యటిస్తున్నారు. అయితే ఆయన పర్యటనలు వరసగా వివాదం అవుతుండటం, ఏదో ఒక అనుకోని ఘటనలు జరుగుతుండటంతో శాంతిభద్రతల సమస్యగా మారుతుంది. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జరగాల్సిన నష్టం రిగిపోతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి సమస్యలను అడ్రస్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అధికారంలో ఉన్నప్పుడు కనపడని సమస్యలు అధికారం లేనప్పుడు కనిపిస్తాయి. అది చంద్రబాబుకు అయినా.. జగన్ కు అయినా అంతే. కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఏ మాత్రం అవకాశం ఉన్నా వెంటనే ప్రతిపక్ష నేతలు అక్కడకు వెళ్లి పరామర్శించి తాము ఉన్నామని ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తారు. నిజానికి ప్రతిపక్ష నేతలు ఎవరు ఎన్ని పర్యటనలు చేసినా ఆ సమస్యలు పరిష్కారం కావు. అధికారంలో ఉన్న పార్టీ మాత్రమే సమస్యలను పరిష్కరించేందుకు అవకాశముంటుంది. అది గిట్టుబాటు ధరలైనా? మరొకటైనా పవర్ లో ఉన్న పార్టీ స్పందిస్తేనే అనుకూలమైన నిర్ణయం వస్తుంది అది తెలిసినా ప్రజలు మాత్రం ప్రతిపక్ష నేతలు తమ వద్దకు వస్తే బాహ్య ప్రపంచానికి తెలుస్తుందని నమ్ముతారు. ఉదాహరణకు మిర్చి రైతుల సమస్యలపై గిట్టుబాటు ధరలు రావడం లేదని జగన్ గుంటూరు పర్యటనలు చేశారు. తర్వాత కొంత అధికార పార్టీలో హడావిడి కనిపించింది. ఆ సమస్య మళ్లీ ఇక కనిపించలేదు. ఇక పొగాకు కు మద్దతు ధర కల్పించాలంటూ రైతులు ఇబ్బందులు పడుతుండటంతో జగన్ పొదిల పర్యటన చేపట్టారు. తర్వాత కేంద్ర మంత్రి వచ్చి పొగాకు బోర్డును సందర్శించి వెళ్లారు. తర్వాత ఆ సమస్య పరిష్కారం అయిందో లేదో తెలియదు. ఇప్పుడు జగన్ బంగారు పాళ్యం పర్యటనలోనూ మామిడి రైతులు పరామర్శించారు. అయితే ఇది కూడా నాలుగు రోజుల తర్వాత అంతే. కానీ జగన్ పర్యటనల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్యకర్తలు భారీగా తరలి వస్తుండటంతో పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. పొదిలి పర్యటనలో టీడీపీ కార్యకర్తలకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో ఒక వ్యక్తి మరణించడం కలకలం రేపింది. దీనిపై జగన్ తో పాటు పలువురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈరోజు తాజాగా బంగారుపాళ్యం ఘటనలో కార్యకర్తలు పోలీసుల లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడ్డారు. జగన్ పర్యటనలు కొన్ని రోజుల ముందు హైటెన్షన్ మధ్య కొనసాగుతుండటంతో పోలీసులకు తలనొప్పిగా తయారయ్యాయి. అలాగని పర్యటనలకు అడ్డు చెప్పలేరు. నిబంధనలు పెట్టినా అమలు కావు. మరి మరో నాలుగేళ్లు ఇలాగే కొనసాగాల్సిందేనా? అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

జగన్ ది విధ్వంస యాత్రే : అచ్చెన్నాయుడు

జగన్ పర్యటన సినిమాసెట్టింగ్ మాదిరిగాఉందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేని సమస్యను సృష్టించేందుకు జగన్ పర్యటనలు చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాల్లో 99 శాతం మామిడి కొనుగోళ్లు పూర్తయ్యాయన్న అచ్చెన్నాయుడు పరిష్కారం కోసం కాదు..ప్రచారం కోసమే వాళ్ల ఆరాటమని, జనసమీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. డబ్బులు ఖర్చు పెట్టి మరీ జనాలను తీసుకొస్తున్నారని అన్నారు. ఆరు కిలోమీటర్ల దూరంలో హెలిప్యాడ్‌కు అనుమతి కావాలన్నారని, వంద మీటర్ల దూరంలో అనుమతి ఇస్తామంటే ఒప్పుకోరని తెలిపారు. హెలిప్యాడ్ దగ్గరకు వచ్చి విధ్వంసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. క్రిమినల్ ఆలోచనలు, సెట్టింగ్‌లతోనే ఇలాంటి కార్యక్రమాలు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ నేతకు చెందిన పొలంలో పండిన మామిడి పండ్లను తెచ్చి రోడ్లపైకి పోసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు నటించారని, జగన్ విపక్షంలో ఉండి కూడా విధ్వంసాన్ని సృష్టించేలా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్.. ఇది నా బాధ్యత: సీఎం చంద్రబాబు



-మొదటిపేజీ తరువాయి

పథకాలు తీసుకొచ్చానని.. రిజర్వేషన్‌లలో మహిళకు పెద్ద పీట వేశానని గుర్తుచేశారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం డబ్బులు ఇచ్చి చదువు చెప్పించే బాధ్యత తనది అని స్పష్టం చేశారు. నారా లోకేష్ విద్యా శాఖను ఏరికోరి మనస్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేసే బాధ్యత తనది అని తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో నో వేకెన్సీ అని బోర్డులు పెట్టారని.. ఇది చూసి చాలా సంతోషంగా అనిపించిందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాగే అన్ని పాఠశాలల్లో కనపడాలని సీఎం అన్నారు.

**లోకేష్‌కు అభినందనలు..**

లీప్ యాప్‌ను తల్లిదండ్రులు డౌన్ లోడ్ చేసుకోవాలని... ఎవరైనా పిల్లలు స్కూల్‌కు దుమ్మా కొడితే పదిన్నర గంటలకే పేరెంట్స్‌కు మెసేజ్ వెళ్తుందన్నారు. లీప్ యాప్‌ను రూపొందించిన మంత్రి లోకేష్‌ను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. పిల్లల స్కూల్ బ్యాగ్‌లపై గత ప్రభుత్వంలో బొమ్మలు వేసుకున్నారని.. బడుల్లో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం స్కూల్స్‌లో మధ్యాహ్న బోజనం రద్దు చేసిందన్నారు. విద్యార్థి దశలో అన్నం పొట్లం కట్టుకొని వాగులు వంకలు దాటుకొని నడుచుకుంటూ బడికి వెళ్లే వాడినని గుర్తుచేసుకున్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని... సన్న బియ్యంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు ముఖ్యమంత్రి.

వాటికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్...

ఎవరైనా గంజాయి సాగు చేసినా అమ్మినా అదే వారికి చివరి రోజు అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. గంజాయికి దూరం కాకపోతే సంక్షేమ పథకాలు కట్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తల్లి పట్ల భక్తి భావం పెరగాలని తల్లికి వందనం పేరు పెట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క టీచర్‌ను కూడా నియమించ లేదని విమర్శించారు. బాత్రూంలో ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేసి వేధింపులకు గురి చేశారని... వాటిని రద్దు చేశామని చెప్పారు. ఆగస్టు లోపల డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి టీచర్స్ బడికి వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. 1995 ఆగస్టు 15 తేదీన మిడ్ డే మీల్స్ కార్యక్రమం ప్రారంభించామని.. విద్యార్థులకు ప్రతిభా అవార్డ్స్ ఇచ్చామన్నారు. పిల్లలకు ఎకరా రెండు ఎకరాలు ఆస్తి ఇవ్వడం కాదని.. బాగా చదివిస్తే కుటుంబం, సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులను వారికి నచ్చిన కాలేజీలో చదువుకునేలా చూడాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## ఆ విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల్లో ఐఐటీ, నీట్ ఉచిత కోచింగ్

**అమరావతి:** రాష్ట్రంలోని గిరిజన, ఎస్సీ సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేలా ఏపీ మంత్రి నారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐఐటీ, నీట్‌లో అతి కొద్దిమార్కుల తేడాతో సీట్లు సాధించలేకపోయిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల్లో ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ విషయంపై సచివాలయంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామితో నారాయణ చర్చించారు. ఈ ఏడాది 80 మంది విద్యార్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు నారాయణ తెలిపారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం అందించనున్నట్లు చెప్పారు. మెటీరియల్, బోధనా సిబ్బందిని నారాయణ విద్యాసంస్థలు ఉచితంగా అందిస్తాయని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే పేద విద్యార్థులకు సహకారం అందిస్తోన్న నారాయణకు డోలా బాల వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## నా కుమారులను రక్షించండి.. మహిళ వినతి.. స్పందించిన పవన్

**అమరావతి :** ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు వెంటనే స్పందిస్తారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు ఉపముఖ్యమంత్రి. ఇప్పుడు తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ సీఎం. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఇద్దరు కుమారులతో పాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.

## బాబు అదిరిపోయే స్కెచ్

-మొదటిపేజీ తరువాయి

తెలుస్తోంది.ప్రధానంగా జనసేన ఉభయగోదావరి తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా విజయం సాధించింది. ఆయా చోట్ల తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. దానిని కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి ఉత్తమం. జనసేన తో పాటు బిజెపికి సీట్లు కేటాయించే నియోజకవర్గాల్లో టిడిపి కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. అది పవన్ కళ్యాణ్ తో పాటు బిజెపి నాయకత్వానికి తెలుసు. అందుకే చంద్రబాబు ఆ రెండు పార్టీల నాయకత్వాలతో ఆలోచన చేస్తున్నారు. టిడిపి ఇన్చార్జ్ ల నియామకంపై కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల.. వారి సిఫారసు తోనే టిడిపి ఇన్చార్జిలను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.మూడు పార్టీల మధ్య సమన్వయ లోపంతో రాజకీయంగా లబ్ధి పొందాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి వ్యూహంతో ఉంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది నేతలు కూటమి పార్టీల వైపు వెళ్లారు. వారు వచ్చే ఎన్నికల నాటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని ఒక అంచనాలు ఉన్నాయి. పేరుకే వారి కూటమి పార్టీలో చేరారు కానీ.. అక్కడ విభేదాలు సృష్టించేందుకు వెళ్లారని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి వారి విషయాన్ని ముందే గ్రహించారు సీఎం చంద్రబాబు. వారిని వలస పక్షులతో పోల్చారు. అందుకే ఇప్పుడు టిడిపి ఇన్చార్జిల నియామకంలో.. ఆ రెండు పార్టీల అభిప్రాయాలను తీసుకొనున్నారు. మూడు పార్టీల శ్రేణుల మధ్య సమన్వయ సాధనకు.. ఎటువంటి లోపాలు తలెత్తకుండా ద్వితీయ శ్రేణి నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# గురు పౌర్ణమి సందర్భంగా యోగా గురువు చింతామణి స్వామిని ఘనంగా సన్మానించడం బిజెపి నాయకులు


**గుంతకల్లు జూలై 10 (ప్రజా జ్యోతి):** గురువారం గురు పూర్ణిమ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల ప్రకారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు ఆధ్వర్యంలో గుత్తి రోడ్డు స్థానిక సరస్వతి విద్యా మందిరం ఉన్నత పాఠశాల నందు యోగా గురువు చింతామణి స్వామిని శాలవాలు,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సత్క.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎఫ్ సి ఐ ఏపీ డైరెక్టర్ మరియు సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ మెంబర్ వనగొంది విజయలక్ష్మి, కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రం సూర్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి, శ్రీనివాసులు, విహెచ్పి మాత శక్తి ప్రముఖ్ జయలక్ష్మి, సుధారాణి, పుల్లారెడ్డి పాల్గొని ప్రముఖులైన యోగా గురువు చింత మునుస్వామిని, బిజెపి సీనియర్ నాయకులు దర్గా రంగన్న ని, రామాచారిని, విశ్రాంతి ప్రిన్సిపాల్ కొండా రెడ్డిని, విద్యా మందిరం హెచ్ఎం దామోదర్ నాయుడు ని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత స్థానం గురువుల దే ప్రతి ఒక విద్యార్థి గురువుల పట్ల పెద్దల పట్ల గౌరవం సంస్కారంతో మెలగాలని మన ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి ఒక్కరి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే విషయంలో ప్రధాన భూమిక వస్తున్నటువంటి ఉపాధ్యాయులు,గురువులదేన్ని, వారిని సత్కరించుకోవాల్సిన బాధ్యత మనందరిని అయినటువంటి విజ్ఞానాన్ని విద్యను ప్రసాదించే




గురువు అని గురు పూర్ణిమ సందర్భంగా గురువులను సేవించుకోవడం మన ప్రధాన బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు ,వన గొంది విజయలక్ష్మి,పట్టణ అధ్యక్షుడు వాసం రవిబాబు పట్టణ ప్రధాన కార్యదర్శి శివశంకర్ విద్యా మందిరం విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కపిలేశ్వర స్వామి ఉన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్ టీచర్ మీటింగ్...

**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ కపిలేశ్వర స్వామి ఉన్నత పాఠశాల యందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఈరోజు ఘనంగా నిర్వహించారు పై సమావేశానికి హెచ్ డి పి పి కార్యదర్శి రఘునాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు అదేవిధంగా స్థానికంగా ఉన్న దొరబాబు గత సంవత్సరం ప్రారంభించిన కార్యక్రమంలో మెరుగైన విద్యార్థులను దత్తత తీసుకొని, వారి చదువుకు అవసరమైన ఖర్చులను అన్ని విషయాలలో కూడా దొరబాబు స్వయంగా చూసుకున్నారు. అదే విధంగా, ఈ సంవత్సరం కూడా పూర్వా విద్యార్థులు అయిన అశోక్, వరుణ్ మరియు ఇతరులు దొరబాబు గారితో చేతులు కలిపి, తమవంతు సహాయాన్ని అందించి, మెరుగైన విద్యార్థుల కోసం నిలబడ్డారు. ఈ సంవత్సరం సైనింగ్ స్టార్ అయినా చిరంజీవి సాయి%అఊ% ఘనంగా సన్మానించి ఇంటర్మీడియట్ చదువులు కొరకు 40 వేల రూపాయలు చెక్కుని బహుకరించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ లోకేష్ బాబు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి ధనలక్ష్మి అదేవిధంగా తల్లిదండ్రుల తరఫున ఎస్ఎంసి చైర్మన్ శేఖర్ మరియు పలని వేలు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోనంగి కృష్ణమూర్తి కార్యక్రమానికి సంబంధించిన పాఠశాల ప్రగతి నివేదికను వివరించారు. పాఠశాల పూర్వ విద్యార్థి దొరబాబు విద్యార్థులు సెల్ ఫోన్ వాడు కానీ తగ్గించాలని తెలిసి తెలియకుండా అందులో ఏవో చూసి మనసుని పాడు చేసుకుంటున్నారని మానసిక అనారోగ్యానికి గురవుతున్నారని తెలియజేస్తూ తల్లిదండ్రులకి సెల్ఫోన్ వాడకం సరైన రీతిలో వాడాలని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులందరూ చదువు మీద దృష్టి పెట్టి సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివినట్లయితే తప్పనిసరిగా మీ అందరికీ కూడా షైనింగ్ స్టార్స్ లభించే అటువంటి గౌరవము ప్రోత్సాహము తప్పనిసరిగా మా వైపు నుండి ఉంటుందని హామీ ఇచ్చారు. తరువాత విలేజ్ సెక్రటరీ లోకేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకి పాఠశాల జీవితం భావి జీవితానికి పునాది వంటిదని ఇక్కడ ఎక్కువ సమయం జ్ఞానార్జనకు ఉపయోగించి మంచి పౌరులుగా తయారవ్వాలని చదువు ఒక్కటే మిమ్మల్ని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి మారుస్తుందని తెలియజేశారు. తర్వాత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి ధనలక్ష్మి ప్రసంగిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోగ్యం పట్ల చూపెట్టవలసిన టువంటి శ్రద్ధను గురించి మరియు తీసుకున్నటువంటి ఆహారాన్ని గురించి తెలియజేస్తూ టీబి వ్యాధి లక్షణాలు నివారణ చర్యలు గురించి చక్కగా అవగాహన కలిగించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన హెచ్ డి పి కార్యదర్శి గారైన ఎస్




రఘునాథ్ ప్రసంగిస్తూ తల్లిదండ్రుల ప్రాముఖ్యతని గురువుల ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి మీది తోడ్పాటు గురించి చక్కగా చిన్నచిన్న కథల ద్వారా వివరించారు అదేవిధంగా నైతిక మానవీయ విలువలతో విద్యార్థులను పెంచాలని చిన్న వాటినుండే వారి లేత మనసుల్లో మంచి విత్తనాలు నాటి యోగ్యులైన పౌరులుగా తీర్చిదిద్దాలని సెలవిచ్చారు. తల్లిదండ్రులు కూడా పై సమావేశంలో వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు తర్వాత సామూహిక సహపంక్తి భోజనాలు పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అందులో పాల్గొని అందరు భోంచేశారు తర్వాత విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి చక్కగా కార్యక్రమం నిర్వహించారు నాగేంద్ర నాయక్ ధన్యవాదములు సమర్పణ మరియు జాతీయ గీతాల తో కార్యక్రమం ముగిసింది.

# బి వి ఎస్ బోయ వాల్మీకుల ఎస్టీ సాధన కోసం ఈ నెల 21న నిరసనగలం జయప్రదం చేయండి

బి వి ఎస్ పత్తికొండ తాలూకా కార్యదర్శి చెన్నకేశవులు

బివిఎస్ తుగ్గలి మండల అధ్యక్షుడు వివి నాయుడు

**ప్రజా జ్యోతి తుగ్గలి** రాజకీయంగా ఆర్థిక సామాజిక పరంగా అన్ని రంగాలలో అత్యంత వెనుకబడిన వాల్మీకి బోయ కులస్తులను బీసీ ల జాబితా నుండి ఎస్టీ ల జాబితా లోకి చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక బి వి ఎస్ పత్తికొండ తాలూకా కార్యదర్శి చెన్నకేశవులు మరియు బివిఎస్ తుగ్గలి మండల అధ్యక్షుడు వివి నాయుడు,వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎలాంటి కులవృత్తి లేని వాల్మీకి బొయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఈ సమస్య న్యాయ పరమైనదని డిమాండ్ చేస్తూ గురువారం, తుగ్గలి వాల్మీకి దేవాలయం నందు సభ నిర్వహించి ఈ నెల 21న పత్తికొండలో జరుగు నిరసనగలం కు హాజరు కావాలని పేర్కొన్నారు,తొలుత వాల్మీకుల ఐక్యత వర్ధిల్లాలి , వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో వెంటనే చేర్చాలని కార్యకర్తలు ,నాయకులు నినాదాలు చేశారు. బి వి ఎస్ పత్తికొండ నూక కార్యదర్శి చెన్నకేశవులు. మాట్లాడుతూ వాల్మీకుల చిరకాల స్వప్న మైన సాధన కోసం ఈ నెల 21న నిరసన గళం



ర్యాలీ, పత్తికొండలో జరగనున్నది అవునా బోయ వాల్మీకులు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే వాల్మికులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని టిడిపి , వైసీపీ నాయకులు ఓట్లు దండుకుని గద్దె నెక్కాక హామీలను విస్మరించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో ఒకచోట లుగా ,మరోచోట లుగా పరగనించేల రెండు నిభందనలు వర్తింప చేయడం దారుణ మన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో బోయలు ఎస్టీ లుగా , ఎస్సీ లుగా కొనసాగితే ఏపీ లో మాత్రం అందుకు భిన్నంగా ఉండడం



శోచనీయం అన్నారు. వాల్మీకి బోయలు ఎదగ కుండా పాలకులు అణిచి వేస్తున్నారని ఇది తగదన్నారు. వాల్మీకి కార్పొరేషన్ కు నిధులు విడుదల చేయక పోవడం విడ్డూరం గా ఉందన్నారు . ఈకార్యక్ర మంలో వాల్మీకి నాయకులు వల్లే వెంకటేష్ , హనుమంతు, వాల్మీకి మళ్ళీ మళ్ళీ, లాలప్ప,తది తరులు పాల్గొన్నా

# కత్తిపూడిలో పలు పాఠశాలల మెగా పిటిఎం 2. లో పాల్గొన్న రాష్ట్ర టిఎస్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ





**కాకినాడ జులై 10 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజాగారు ఆదేశాల మేరకు కత్తిపూడి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్, మరియు ఎంపీయుపి స్కూల్,శ్రీ నిధి స్కూల్ ల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ల మీటింగ్ 2.0 కార్యక్రమంలో రాష్ట్ర టీఎస్టీయుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నా ఈశ్వరుడు పాఠశాల పనితీరు, అభివృద్ధి,విద్యార్థుల చదువు గురించి,ఉత్తీర్ణత శాతం మెరుగుపరుచుటకు చర్యలు గురించి,విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం పాఠశాలల అభివృద్ధిపై కృషి చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నియోజవర్గ అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నారన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎంతమంది పిల్లలు చదువుకున్నా వారందరికీ తల్లికి వందనం వేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్,హైస్కూల్ చైర్మన్ ఇసరపు సురేష్,టీడీపీ నాయకులు గాబు కృష్ణ,మాజీ ఎంపిటిసి సభ్యులు కంచిబోయిన శ్రీను, కేలంగి నూకరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయుడు సూరిబాబు,గజ్జి సుబ్రహ్మణ్యం,బైపిన విజయ్,కందా గోవింద్,ఎంపీయుపి స్కూల్ చైర్మన్, శ్రీ నిది స్కూల్ ప్రిన్సిపాల్ నాయుడు రవి,ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జరిగిన మెగా పిటిఎం 2.0 కార్యక్రమం



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో గురువారం మెగా పిటిఎం 2.0 కార్యక్రమం విజయవంతంగా జరిగాయి. ఎద్దులదొడ్డి జెడ్పి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రాముల విజయ్ ,టిడిపి సీనియర్ నేత శ్రీనివాసులు గౌడు లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవ స్థలో అనేక మార్పులు వచ్చాయన్నారు. విద్యారంగంలో పురోగతి కోసం, విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక, ఇతరత్రా రంగాల్లో కూడా ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, వ్యాయామ ఉపాధ్యాయుడు రంగస్వామి, ఉపాధ్యాయులు గోవిందు నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.ం

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో ముదునూరి




**కాకినాడ జులై 10 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో జరుగుచున్న వైయస్సార్సీపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు తాడేపల్లిగూడెం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మాజీ డిప్యూటీ సీఎం మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జి కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన జరుగుతున్న విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ ప్రత్తిపాడు నియోజకవర్గ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు,ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నాయకులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్స్, జడ్పీటీసీలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

చొప్పల శ్రీనివాస్

అట్టహాసంగా తల్లికి వందనం కార్యక్రమం

జిన్నూరులో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, జులై-10:** పేద పిల్లల విద్యాభివృద్ధికి ,ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్ అన్నారు. జిన్నూరులో గురువారం మెగా పేరెంట్స్, ఆత్మీయ సమావేశంలో భాగంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వందన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా చొప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.13 వేలు చొప్పున అందజేయడం శుభపరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా సర్కార్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొలువులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతోపాటు కొరవడిన ఉపాధ్యాయులను భర్తీ చేయడం ద్వారా విద్యాభివృద్ధి కృషి చేసింది అన్నారు. పండుగ వాతావరణం కల్పించి అట్టహాసంగా తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించడం విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల భక్తి భావం పెంపొందించటమే అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ పిల్లల విద్యార్థులకి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ద్వారా విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. విద్యార్థుల చదువు మధ్యలోనే ఆగిపోకూడదని అందుకు ఆర్థిక ఇబ్బందులు కారణం కాకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో పథకాన్ని అమలు చేస్తుంది అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా, సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా తల్లికి వందనం పథకం అమలు చేయడం చారిత్రాత్మకం అన్నారు. దేశ ప్రగతి సంపూర్ణ అక్షరాస్యతతోనే సాధ్యమని నమ్మిన ముఖ్యమంత్రి చంద్రబాబుకే ఆ ఘనత దక్కుతుంది అన్నారు. జమ్మూ బేబీ మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కే.విజయకుమార్, ఉపాధ్యాయులు కే.హేమలత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదపాటి నాగరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కడమ కుంట్లలో శ్రీ వైశ్యరాయ ఆలయంలో గురువారం గురు పూర్ణిమ వేడుకలు



**ప్రజా జ్యోతి తుగ్గలి,** మండలం పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో వెలసిన శ్రీ వైశ్యరాయ ఆలయంలో గురువారం గురు పూర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధల తో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి, వ్యాసరాజ మహాముని, షిరిడి సాయిబాబా స్వాముల కు పూజలు నిర్వహించారు. అలాగే వేద పండితులు హోమం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వైశ్యరాయ ఆలయం నిర్వాహకుడు ఎర్ర లింగన్న మాట్లాడుతూ గురు పూర్ణిమ వేడుకల లో పాల్గొన్న కుటుంబాలకు సకల సౌభాగ్యాలు కలుగుతా యన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, బాగుంటు ందన్నారు. వివాహాలు కూడా త్వరగా జరుగుతాయి అన్నారు. ఈరోజు ప్రతి హిందువు తనకి తోచినంత దానం ఇతరుల కు చేయాలని ఆయన తెలిపారు.

# మనిషి జీవితాన్ని మార్చే శక్తి చదువుకు వుంది...



**కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు..**
**విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఉన్నత శిఖరాలకు ప్రభుత్వ విద్య.. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చెస్ క్రీడా పై శిక్షణ ఏర్పాటు చేస్తాం..**
**తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**





**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోగలరని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి కొర్లగుంట లోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ గారి నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, ఉచితంగా యూనిఫామ్, షూ లు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 13000 జమ చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఈ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు లేవని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు జీవితంలో కష్టాలను ఎదుర్కొనే శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. గురువులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తెలివితేటలను పెంచేందుకు త్వరలో ప్రతి పాఠశాలలో చెస్ క్రీడ పై శిక్షణ ఏర్పాటు చేస్తామని ఈ విషయాన్ని తాను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు వివరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు తుడా తోపాటు తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని పాఠశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రవిచంద్రన్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రవికుమార్, పాఠశాల చైర్మన్ వాణి, ఇన్చార్జి చైర్మన్ రహంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య





**గుంతకల్లు జులై 10 (ప్రజా జ్యోతి):** పేదరికాన్ని రూపుమా పే ఆయుధం విద్య అని వక్తలు అన్నారు.గురువారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశం కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు.మెగా పేరెంట్ టీచర్ మీటింగులో తల్లిదండ్రులు, విద్యార్థులు అధ్యాపకుల ను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తు కు బలమైన పునాది వేయాల ని ఏకైక లక్ష్యంతో ఈ మేఘా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య సంబంధా లు మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల అభ్యాసన పురోగ తిని చర్చించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంద ని ఆయన తెలిపారు.విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిది ద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.విద్యార్థులు ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితము లో లక్ష్యసాధనలో ముందుకు సాగాలన్నారు.తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుడిని ఆరాధించడం మన సంప్రదా యమని, కావున ఉపాధ్యాయు డు బాధ్యత వహించి విద్యార్థు లను అద్భుతమైన శక్తులుగా తీర్చిదిద్ది ప్రయోజకులగా తయారు చేయాలన్నారు. విద్యార్థిలో అద్భుతమైన శక్తి దాగి ఉంటుందని, ఉపాధ్యా యులు వారికి దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారు అన్నా రు.తల్లిదండ్రులు కూడా విద్యార్థుల జీవితంలో బాధ్యత వహించి వారికి మార్గదర్శకులు గా నిలవాలని గుంతకల్లు మండల తహసిల్దార్ రమాదేవి అన్నారు.తల్లికి వందనం పథకం విద్యార్థులకు ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే అనేక అంశాలను కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్నా మని కళాశాల కరస్పాండెంట్ శ్రీ కేసీ హరి అన్నారు.విద్యార్థు ల పురోగతి లక్ష్యంగా అనేక కార్యక్రమాలు కళాశాలలో చేపడుతున్నామన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థు లు ,తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు ఈ సమావేశా నికి హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా అనేక పోటీ కార్యక్రమాలు కళాశాలలో నిర్వహించి, బహుమతులు అందజేశామనీ ప్రిన్సిపాల్ వరప్రసాద్ అన్నారు.

# నేటి పౌరులు రేపటి దేశ భవిష్యత్తు ఆధారం



**బాలిక ల-2 ఆశ్రమ పాఠశాల ముఖ్య అతిధిగా పాల్గొన్నా జడ్పీటీసీ దిసారి గంగరాజు...?**
**విద్యార్థుల తల్లిదండ్రులు నెలకు ఒక సరే రావాలి హెచ్ఎం మంగమ్మ...!**





**అనంతగిరి మండలం జూలై 10( ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి విద్యార్థుల పట్ల తమకెంత బాధ్యత ఉంటుందో తల్లిదండ్రులకు అంతే బాధ్యత కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారని అనంతగిరి జడ్పీటీసీ దిసారి గంగరాజు విద్యార్థుల తల్లిదండ్రులతో పిలుపు నివ్వడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు మీరు గమనించవలసిన విషయం మీ ఒక కుమారులు కుమార్తెలు సమాజంలో జరుగుతున్న కొన్ని చెడు అలవాట్లకు బానిస కాకుండా తగు జాగ్రత్తలు విద్యార్థుల తల్లిదండ్రులుగా మీకు కూడా పూర్తి బాధ్యత ఉంటుందని ఆయన కోరారు. అలాగే అనంతగిరి బాలికల - 2 ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్. ఏం. మంగమ్మ మాట్లాడుతూ మొదటి తల్లిదండ్రులు మీరైతే పాఠశాలలో చేర్పించిన తర్వాత రెండో తల్లిదండ్రులు మేము కాబట్టి పాఠశాలలో చదువుతుండగా మా తోటి ఉపాధ్యాయులతో పాటు మేము కూడా విద్యార్థులపై దృష్టి పెట్టి ఉంటామని ఆమె తెలిపారు. అలాగే మీరు కూడా విద్యార్థులు పాఠశాల సెలవులపై మీ ఒక ఇంటిలో విద్యార్థులు వచ్చినప్పుడు వారు ఏమి చేస్తున్నారని ఒక కంటి చూపు వారిపై గమనించి ఉంచాలని ఆమె అభిప్రాయపడ్డారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం 2.0 ను గురువారం నాడు అనంతగిరి బాలికల-2 ఆశ్రమ పాఠశాలలో ఆహ్లాదకరమైన నాట్యం విద్యార్థులు తల్లిదండ్రులతో ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. అనంతగిరి బాలికల-1 ఆశ్రమ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులు తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు . వారి నడవడిక ఆరోగ్యం అనే విషయాలపై తాగు జాగ్రత్త లు తల్లిదండ్రులకు ఆయా క్లాస్ ఉపాధ్యాయులు విద్యార్థుల పై దృష్టి పెట్టి ఉండాలని ఆయన వివరించారు, అనంతరం అనంతగిరి (బాయ్స్) ఆశ్రమ పాఠశాల తల్లిదండ్రుల్లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు అప్పలస్వామి మాట్లాడుతూ రేయింబగళ్లు విద్యార్థుల అభివృద్ధికై కృషి చేస్తున్నామని వివరించారు, విద్యార్థులు కూడా అదే రీతిలో చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే చదివిన పాఠశాలకు పుట్టి పెరిగిన ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు వస్తారని విద్యార్థులకు హితబోధ చేశారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వము తల్లికి వందనం పేరుతో ఒక కుటుంబంలో ఎంతమంది బడి ఈడు పిల్లలు ఉన్నారో అంతమందికి రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం 13వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తూ ప్రోత్సహిస్తున్నారని వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు దాటిన ప్రతి విద్యార్థికి 20వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో వేసేందుకు ఇప్పటికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అభ్యసించి మంచి నడవడిక తో క్రమశిక్షణతో కూడిన విద్యను పొందాలని ఆయా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూచించారు, అనంతరం సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలోని భోజన సదుపాయం ఏర్పాటు చేశారు దీంతో పాఠశాల ప్రాంగణమంతా సందడి వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో అనంతగిరి రెవిన్యూ శాఖ అధికారి మాణిక్యం, పోలీస్ శాఖ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా పోలీస్ లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు మండల ప్రజా నాయకులు పాఠశాల కమిటీ చైర్మన్ లు తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి,,,

పామిడి పట్టణంలో భవసర క్షత్రియ సమాజ్ రంగసుభే ఫిర్కా ఆధ్వర్యంలో గురువారం ఉట్ల తేరు నిర్వహించారు. రంగు, రంగుల పూలమాలల తో నయనంద కరంగా తేరు ను అలంకరించి,పాండురంగస్వామి రుక్మిణి దేవి లను రథం లో ఉంచి ఆషాడ మాస బ్రహ్మోత్సవం చేశారు.,కర్ణాటక రాష్ట్రం కొప్పల్ నుండీ విచ్చేసిన దిండి భజన మండలి, పామిడి బృందం వారు భజనలు చేశారు. ఉట్ల మనుకు ఉట్టి కుండ కట్టి పగుల కొట్టారు. అనంతరం గ్రామోత్సవం 3గంటల వరకు సాగింది





## మాంటిస్సోరిలో మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమం



**తాళ్లపూడి, జులై 10, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి లో గల మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమం తల్లి దండ్రుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వి.వి. అనిష్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. స్కూల్ విద్యార్థులలో చిన్న వయస్సు నుంచి నైపుణ్యం గుర్తించి తల్లితండ్రులు తగిన విధంగా ప్రోత్సాహకం అందించాలని కోరారు. ప్రతి విద్యార్థి స్కూల్ కి విధిగా హాజరు అయ్యేలా తల్లి దండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అదే విధంగా విద్యార్థిని విద్యార్థులు చదువులో చక్కగా రాణించి ఉత్తమ ఫలితాలు దక్కించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు విద్యార్థినీ, విద్యార్థులు పాద పూజ చేశారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## జనసేనకు తగిన గుర్తింపు లేదు మాజీ ఎమ్మెల్యే టి.వి.రామారావు



**తాళ్లపూడి,జులై10, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం లో జనసేన పార్టీ కి అన్యాయం జరుగుతుందని కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ టి. వి. రామారావు ఆధ్వర్యంలో రోడ్ కం రైల్ వంతెన వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి.వి.ఆర్. మాట్లాడుతూ ముందుగా జనసేన నాయకులను క్షమించమని కోరుతున్నానని అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో 14 సొసైటీ లు ఉండగా 13 టిడిపి కి కేటాయించి జనసేన కు ఒక సొసైటీ కేటాయించడం అన్యాయమని అన్నారు. ఎన్నికల సమయంలో మా సహకారం తీసుకుని ఇప్పుడు ఇలా ఏకపక్ష పాలన చేయడం పొత్తు ధర్మమా అని ప్రశ్నించారు. ప్రస్తుతం కొవ్వూరు రాజకీయంలో జనసేన కు ఎటువంటి ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు రోజులో లోకల్ బాడీ ఎలక్షన్ లో ఇదే పొత్తు ధర్మం పాటిస్తే జనసేన పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జనసేన ను గుర్తించమని రోడ్డు ఎక్కామే గాని ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని అన్నారు. ఈ నియోజకవర్గంలో జనసేన కు మనుగడ ఉండకూడదు అనే ఉద్దేశంతో కొంతమంది టిడిపి నాయకుల ఆలోచన అని అన్నారు. మా జనసేన నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చి ఆదుకోమని ప్రాదేయ పడుతున్నామని టీవీఆర్ తన ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు యూత్ పాల్గొన్నారుద

## జగపతినగరం గ్రామంలో ఘనంగా షిరిడి సాయిబాబా వారి పల్లకి ఊరేగింపు.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు గురు పౌర్ణమి పురస్కరించుకుని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం కిర్లంపూడి చల్లంగి జగపతినగరం గ్రామ పురవీధులలో కోలాటాలతో స్వామివారి పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. చదలవాడ బాబి. నక్క అప్పలరాజు. ఆడారి నానాజీ. సూరిశెట్టి వీరబాబు. నక్కా రమణ. కర్రీ కృష్ణ బ్రదర్స్. కోడెల నల్లబ్బాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారుద


## మునీశ్వరి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులు



**గుంతకల్లు జూలై 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణానికి సమీపాన గల కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం బంటానహా ల్ గ్రామానికి చెందిన,మున య్య,ఈశ్వరమ్మ దంపతుల కుమారులు ఏర్పాటుచేసిన మునీశ్వరి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోజున 2024,25 విద్య సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ,ద్వితీయ, తృతీయ విజయం సాధించిన ఏరూరు జిల్లా పరిషత్ హై స్కూల్,రజిని,ఆదిత్య,కార్తీక్, చిప్పగిరి జిల్లా పరిషత్ హై స్కూల్ అనూష,సుభాన్ బి, భావన,నేమకల్లు జిల్లా పరిషత్ హై స్కూల్,అరవింద్, అమీనా వీరేష్ 9 మంది విద్యార్థులకు,బి.మునయ్య, ఈశ్వరమ్మ దంపతులు చేతులు మీదుగా,నగదుతో పాటు జ్ఞాపికలను అందజేశా రు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ బి రంగనాథ్, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, ట్రెజరీ బి.రాము మాట్లాడుతూ మా అమ్మ మా నాన్నగారి ఆశీర్వాదాలు వలన మేము ఉన్నంతవరకు మండలంలో గల ఈ మూడు స్కూళ్లకు నగదు తో పాటు అవార్డులు ప్రధానం చేయడం జరుగు తుందని,మరి ముఖ్యంగా చిన్నప్పటి నుంచి కష్టంతో పెరిగి ఈరోజు మా అమ్మ నాన్న కృషి వలన ఒక స్థాయి లో ఉన్నామని చాలా గర్వంగా తెలియజేస్తున్నామని, కర్ణాటక లో ఒక కాలేజ్ ని నడుపుతు న్నామని,ఆ కాలేజీ వలన మాకు చాలా గుర్తింపు వచ్చిందని, తొందరలో మన గుంతకల్లు పట్టణంలో ఒక కాలేజ్ ని నడుపుతామని, తెలియజేశారు.ముఖ్యంగా మా అమ్మానాన్నలు మాకు చెప్పిన నీతి ఒక్కటే ఉన్న దానిలోనే పదిమందికి సాయపడమని,విద్యను 10 మందికి పంచమని,మాకు ఉన్న దానిలోనే ఎటువంటి లాభాన్ని ఆశించకుండా ప్రతి ఒక్క విద్యార్థికి న్యాయం చేయాలన్నదే మా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు.

# తల్లికి వందనం, విద్యార్థులకు ఉచిత సైకిళ్లు




పిటిఎం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్

**బాపట్ల జూలై 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మన పిల్లలే దేశ భవిష్యత్తు అని పేర్కొన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, విద్యాభివృద్ధికి ప్రభుత్వం సంకల్పంతో పనిచేస్తుందన్నారు. మేదరమెట్ల జడ్పీ పాఠశాలలో జరిగిన మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమం, తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం, ఆటల పోటీలు జరిగాయి. మంత్రి చేతుల మీదుగా మేదరమెట్ల, తమ్మవరం, సోమవారంపాడు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా 452 సైకిళ్లను పంపిణీ చేశారు. విజేతలకు ప్రతిభా పురస్కారాలు, ప్రతి విద్యార్థికి మొక్కలు అందించారు. రాష్ట్రం వ్యాప్తంగా తల్లికి వందనం పథకం కోసం ప్రభుత్వం 10 వేల కోట్ల రూపాయలను మంజూరు చేసిందని, విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు బదిలీ జరిగిందన్నారు. సెల్ ఫోన్లు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, పాఠశాలల మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించేందుకు ఈ కార్యక్రమం ఓ వేదికగా నిలుస్తోందన్నారు. విద్యార్థుల మానసిక, భౌతిక అభివృద్ధికి పాఠశాల వాతావరణం అనుకూలంగా ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, ఎంపీపీ ప్రసన్న కుమారి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడి కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నామా. కొండబాబు.





రెండు దశాబ్దాల తర్వాత తండ్రి స్థానాన్ని ఎందుకు ఉంచుకున్న కుమారుడు

**తాళ్లపూడి,జూలై7, ప్రజాజ్యోతి న్యూస్** తాడిపూడి సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టబోతున్న నామా కొండబాబు నివాసం వద్ద శుక్రవారం సందడి వాతావరణం నెలకొంది. గ్రామ దేవత ముత్యాలమ్మను దర్శించుకుని గ్రామ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజల మధ్య అత్యంత అంగరంగ వైభవంగా పండితులు సొసైటీ కార్యాలయంలోకి స్వాగతం పలికి వేద మంత్రాలు నడుమ అనంతరం నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) తాడిపూడి సొసైటీ అధ్యక్ష పదవిని చేపట్టారు. డైరెక్టర్లుగా నామా రంగనాయకులు, గొంతి. రమేష్ బాధ్యతలు అందిపుచ్చుకున్నారు. ఈ సొసైటీ కి నామా కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఎప్పటి నుంచో ఉంది. సుదీర్ఘ కాలం పాటు సొసైటీకి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిసూ ప్రజలకు సేవలందించి సొసైటీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన నామా శ్రీరాములు అప్పట్లో పార్టీ లోనూ మరియు వివిధ జిల్లాస్థాయి పదవుల్లో నియమితులై ఉండడం వలన సొసైటీ అభివృద్ధికి సమయం కేటాయించలేక పోవడం కారణం చేతరైతులకిఎల్లప్పుడూ సేవలు అందించాలని నా వల్లరైతుల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన అనుచరులకు అధ్యక్షులు గా చేయడంలో కృషి చేసి వారికి కూడా రాజకీయ గుర్తింపుని తెచ్చారు. అనంతరం కొన్ని సమీకరణాల కారణంగా రెండు దశాబ్దాల పాటు సొసైటీ పదవి నోచుకోని నామా కుటుంబం తాజాగా మరలా నామా శ్రీ రాములు వైభవాన్నితెరమీదకు తెస్తూ కొండబాబు గురువారం చైర్మన్స్థానాన్ని భర్తీ చేసి నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ఈఅవకాశాన్ని కల్పించిన నియోజకవర్గ నాయకులు అచ్చిబాబు కి, ఎమ్మెల్యే ముప్పిడి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంత నమ్మకంతో బాధ్యతలు అప్పచెప్పిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సొసైటీలో ఏ సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సొసైటీ కొరకు తన తండ్రి ఎలా అయితే కృషి చేశారో అదే రీతిలో నేనుకూడా కృషి చేస్తానని కొండ బాబు తెలిపారు. చైర్మన్ హోదాలో తనకి వచ్చే జీతాన్ని నా సొంత ఖర్చులకు వాడకుండా సొసైటీ మరియు గ్రామ అభివృద్ధి కొరకు ఖర్చు చేస్తానని మాట ఇస్తున్నానని అన్నారు. అనంతరం జిల్లా తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్, సిద్ధన రాధాకృష్ణ మరియు యూత్ ఆధ్వర్యంలో భారీ గజ మాలతో సత్కరించి అభినందించారు .ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్



నాయకులు నామ. శ్రీరాములు, మాజీ సర్పంచ్ లింగంపల్లి. సత్యనారాయణ సొసైటీ సెక్రెటరీ బొర్రా, రామచంద్రం, తిరుమలశెట్టి .సత్యనారాయణ ఎండపల్లి శేఖర్, కూటమి, కొండబాబు యూత్ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం



**విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**
**కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా**
**ప్రభుత్వ పాఠశాలలు**
**పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల**
**పాత్ర కీలకం ప్రభుత్వ విద్యా బలోపేతానికి**
**కృషి చేయాలి ఎమ్మెల్యే కూన రవికుమార్**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** విద్యార్థుల ప్రగతే ప్రభుత్వ లక్ష్యమని ,విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం తండ్యాం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాద్యాయులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రగతిని ,ప్రవర్తనను తెలుసుకునేందుకు మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పాఠశాల అభివృద్ధి లో తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యార్థులకు



విలువతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నతంగా చదివితే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువులో ఉపాద్యాయుల పాత్ర ఎంత కీలకమో,తల్లిదండ్రుల పాత్ర అంతే కీలకమేనని అన్నారు.అనంతర్ విద్యార్థులతో కలిసి రవికుమార్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కిలారి భాస్కర రావు , తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, ఎంపిడిఓ మన్మథ రావు ,మండల విద్యాశాఖ అధికారులు గట్టు శ్రీరాములు పట్నాన రాజారావు ప్రధాన ఉపాద్యాయులు జి మోహన్ రావు పశువర్దన శాఖ ఏ.డి.గోరు రఘునాథ్ ,తా, కింతలి పి.హెచ్.సి డాక్టర్లు నవీన్ కుమార్ అనూష శివ శంకర్, ఏ.పి.ఎం లు ఆర్ రామ మూర్తి , గురుగు బెల్లి శ్యామల రావు




ఉప సర్పంచ్ మేక నారాయణ రావు ,మాజీ ఎంపీటీసీ సనపతి సూర్యనారాయణ మాజీ సర్పంచ్ నర్సింగ రావు ,కె శ్రీనివాస రావు ,ఎల్ ఆనంద్ టి.ఎన్.ఎస్.ఎఫ్ జనరల్ సెక్రటరీ గురాల సుమంత్ ఎంపీటీసీ ప్రతినిధి వడగా మోహన్ కూటమి నాయకులు కార్యకర్తలు, ఉపాద్యాయులు తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదేవరపేట కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా జీ.వి.ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



**తాళ్లపూడి ,జూలై10,ప్రజాజ్యోతి న్యూస్** అన్నదేవరపేట విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ గా గౌరిజాల వెంకటప్రసాద్, డైరెక్టర్లుగా చెవ్వూరి.బంగార్రాజు, వెలుగుబంటి. బాలకృష్ణ గురువారం సొసైటీ కార్యాలయంలోబాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా అల్లూరి ఉమా ప్రకాష్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏర్పాటుచేసిన సభలో జీ.వి.మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించినని యోజకవర్గ పెద్దలు అచ్చిబాబుకి, ఎమ్మెల్యేముప్పిడికిధన్యవాదాలు తెలిపారు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సొసైటీ అభివృద్ధిలో తనవంతుకృషి చేస్తానని అన్నారు సొసైటీ కి సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన నేరుగా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు నూతన కార్యవర్గానికి రైతులు,నాయకులు , కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో ముళ్ళపూడి రామచంద్రం, కొఠారు వెంకట్రావు,కాకర్ల సత్యేంద్ర ,కూచిపూడి గణపతి, కూచిపూడి లక్ష్మణరావు, చెవ్వూరి.రాము ,నరేంద్ర, దుగ్గిరాల ప్రకాష్, మాజీ సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీ కృష్ణ దేవరాయలు, కొమ్మిరెడ్డి శ్రీనివాస్ మరియు రైతులు గ్రామ ప్రజలుపాల్గొన్నారుధ

## ప్రమాదంలో కాలు కోల్పోయిన హెూంగార్డ్‌కు 15 లక్షల రూపాయల బీమా చెక్కు

బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి చేతుల మీదుగా అందజేత



**బాపట్ల జూలై 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రమాదవశాత్తు కాలును కోల్పోయిన హెూంగార్డ్ తెల్ల శివకుమార్‌కు ఆర్థిక భరోసా కల్పిస్తూ 15 లక్షల రూపాయల బీమా చెక్కును బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ గురువారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో అందజేశారు. విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద 2024 అక్టోబర్‌లో జరిగిన ప్రమాదంలో శివకుమార్ కుడికాలు పూర్తిగా కోల్పోయారు. అనంతరం కృత్రిమ కాలు అమర్చారు. ఆయన వద్ద ఉన్న పోలీస్ సాలరీ ప్యాకేజీ అకౌంట్ ద్వారా బీమా పొందేందుకు జిల్లా ఎస్పీ చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పోలీస్ ఉద్యోగి పోలీస్ సాలరీ ప్యాకేజీ ఖాతా ప్రారంభించుకోవాలని, అది బీమా వంటి ప్రయోజనాలకు మార్గం వేస్తుందని చెప్పారు. పోలీస్ సిబ్బందిని కుటుంబంగా భావిస్తున్నామని, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ సారధి, హెూంగార్డ్ ఆర్ఐ శ్రీకాంత్, యాక్సిస్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ శివ కుమార్ ను పరామర్శించిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు



**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బంగారుపాలెం పర్యటన నేపథ్యంలో దాడికి గురై తీవ్రంగా గాయపడి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫోటో జర్నలిస్ట్ శివకుమార్ను గురువారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పరామర్శించారు. దాడి ఘటనకు సంబంధించిన వివరాలను శివకుమార్ ను అడిగి తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఫోటో జర్నలిస్ట్ కు అందుతున్న వైద్యసేవల గురించి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పాత్రికేయుడు శివకుమార్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.., ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుందని భరోసానిచ్చారు. అదే సమయంలో శివకుమార్ పై దాడి పాల్పడ్డ వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునే విషయంలో కూటమి ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడదన్నారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు చేపడుతుందని ఎంపీ తెలిపారు.

## యస్వీయూలో పలు సెక్షన్ల ఆధునీకరణ



**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పరిపాలనా భవనంలో పలు సెక్షన్ల ఆధునికీకరణ దిశగా నూతన సొబగులు దిద్దుకుంటున్నాయి. ఈ క్రమంలో ఈరోజు ఎస్టాబ్లిష్ మెంట్ 1,2,3 సెక్షన్లను యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ప్రారంభించారు. విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి పూర్తిగా ఆధునిక హంగులతో ఈ విభాగాలు రూపుదిద్దు కున్నాయి. కంప్యూటర్, శీతలీకరణ. ఆన్లైన్ సదపాయం వంటివి ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారులు సురేష్, నరసింహులు, రాఘవేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సూపరిపాలనతో పల్లె ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నాయి..

ఏపీ సీఎం చంద్రబాబు పాలనా దక్షతను
ప్రజలు మెచ్చుకుంటున్నారు
సూపర్ సిక్స్ పథకాల అమలు పై
ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో
చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడీ
నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వ సూపరిపాలనతో పల్లె ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతను ప్రజలు మెచ్చుకుంటున్నారనీ వారు తెలిపారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాల అమలు పై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం.., ఎస్. ఆర్. పురం మండలం, కటిక పల్లెలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు. అంతకు ముందు.. కటిక పల్లెకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎస్. ఆర్. పురం మండలాధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు నేతృత్వంలో... టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజశేఖర్ నాయుడు , మండల ఉపాధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కటిక పల్లి మాజీ సర్పంచులు బాబు నాయుడు, బుజ్జి ,మాజీ ఎంపీటీసీలు వేమా నాయుడు, కే.యం.రవి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి శేఖర్, బి.సి.సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సి.జీవన్ రెడ్డి , టీడీపీ నేతలు త్యాగరాజుల నాయుడు, మాధవ నాయుడు , బాలాజీ నాయుడు, ధనుంజయ నాయుడు, కూటమి నాయకులు కార్యకర్తలు మంగళ వాయిద్యాలు, బాణాసంచా.., గజమాలలతో ఘనంగా స్వాగతం పలికగా.., ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్... కూటమి శ్రేణులతో కలిసి సుపరిపాలాలు తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కటికపల్లెలోని ప్రతి గడప కెళ్ళి,.. సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంచుతూ.., ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాల అమలు తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను తక్షణం అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. అవ్వా తాతలు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు, డప్పు కళాకారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సక్రమంగా అందజేస్తున్నారా లేదా..? అన్న విషయాన్ని వారినే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అవ్వలతో కూర్చొని కూటమి ప్రభుత్వం పని తీరు ఎలా పనిచేస్తుంది..! ఏమైనా లోపాలున్నాయా..! అని ఆ వయోవృద్ధులను అడగగా..అందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. మళ్ళీ మాకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రావాలని కోరుకున్నారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ... ఏడాది పాలనలో తాము చేసిన పనులు ప్రజలకు ఏ మేరకు దోహదపడ్డాయో అన్న విషయాలను స్వయంగా తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు కూడా తమకు ఇస్తున్న గౌరవాన్ని బాధ్యతగా భావిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజల ఆశీస్సులతో.., ప్రజల ఆశయాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ.., గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో.. టిడిపి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేత, రిటైర్డ్ ఎస్పి స్వామి, పెనుమూరు మండలం మండలాధ్యక్షులు రుద్రయ్య నాయుడు, జీడి నెల్లూరు మండలం మండలాధ్యక్షులు స్వామి దాస్, కార్వేటి నగరం మండలం మండలాధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, వెదురు కుప్పం మండలం మండలాధ్యక్షులు లోకనాథ రెడ్డి, టిడిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఇందిరమ్మ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, నియోజకవర్గ యువత అధ్యక్షులు కిషన్ చంద్ , కూటమి నాయకులు, రెడ్డెప్ప, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రభుత్వ బడులతోనే.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

సర్కారీ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావాలి
కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పనిచేయాలి
గవర్నమెంట్ స్కూలల్లో
విద్యార్థుల సంఖ్యను పెంచాలి
అధ్యాపకులకు సూచించిన చిత్తూరు
ఎంపీ దగ్గుమళ్ళ.., పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్
మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి
హాజరైన ఎంపీ ఎమ్మెల్యేలు...



**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ బడులతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. ఈ నేపథ్యంలో కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా సర్కారీ పాఠశాలలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో విద్యార్థుల సంఖ్యను పెంచి.., గవర్నమెంట్ స్కూల్స్ కి పూర్వ వైభవం తీసుకురావలసిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని వారు సూచించారు. అప్పుడే కూటమి ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చిన వారవుతారని చెప్పారు. గురువారం పూతలపట్టు నియోజకవర్గం.., బంగారు పాళెం మండలం, కీరమంద.., బంగారు పాళెం గ్రామాల్లోని జెడ్.పి.యచ్.హై స్కూళ్ళలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు ప్రభుత్వ పాఠశాలలకు విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, సీనియర్ టీడీపీ నేతలు జయ ప్రకాష్, టిడిపి చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్.., జెడ్.పి.యచ్.హై స్కూళ్లకు చెందిన ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పాఠశాలల ప్రాంగణంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, సరస్వతి దేవికి పూజాధి కార్యక్రమాలను నిర్వహించి, మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశానికి పట్టుకొమ్మలు ప్రభుత్వ బడులేనన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. అయితే ఆధునిక పోకూడలతో సర్కారీ బడుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిన నేపథ్యంలో.., వాటి పరిరక్షణకు కావలసిన చర్యలను ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిందని తెలియజేశారు. అధ్యాపకులు కూడా తల్లిదండ్రుల సమన్వయంతో ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. తామంతా గవర్నమెంట్ పాఠశాలలలోనే విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నామని గుర్తుచేసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు.., ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడంలో తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు.

# తిరుపతి లో పర్యటించిన స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్చిటెక్చర్ ప్రొఫెసర్లు..







తుడా మాస్టర్ ప్లాన్ సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక...
తుడా పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను వివరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రానున్న ఐదేళ్లలో తిరుపతి నగర పరిధిని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యం తో జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలతో తుడా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తుడా అభివృద్ధిపై స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్చిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లు గురువారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుడా అధికారులు తుడా పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. తాము తుడాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యి తుడా అభివృద్ధికి సహకారం అందజేస్తామన్నారు. అనంతరం శెట్టిపల్లి భూములను తుడా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, పర్యాటక కేంద్రాలు ఉన్నందున నిత్యం లక్షలాదిమంది భక్తులు, పర్యాటకులు జిల్లాకు విచ్చేస్తున్నారని తెలియజేశారు. వారికి అన్ని రకాల వసతులు కల్పించడానికి తుడా కృషి చేస్తుందన్నారు. టీటీడీతో కలసి తుడా తిరుపతి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నదని, అదే స్థాయిలో శ్రీకాళహస్తి దేవస్థానం తో కలిసి శ్రీకాళహస్తి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అందుకు అవసరమైన మాస్టర్ ప్లాన్ రోడ్లను వేస్తున్నామన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే చిత్తూరు అభివృద్ధి సాధ్యం

చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మారుస్తాం

**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. చిత్తూరు కార్పోరేషన్ రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వారు తెలిపారు. జిల్లా కేంద్రమైన చిత్తూరును అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడమే తమ ముందున్న లక్ష్యమని ఉద్ఘాటించారు. చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండాగా చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్..., చిత్తూరు నగరంలో ప్రధాన రహదారుల విస్తరణ పనులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ, భాస్కర హోటల్ సమీప రోడ్డైన చిత్తూరు రహదారి మార్గాల విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మీడియాతో ప్రగతి పథంలో దూసుకెళ్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన విషయాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో చిత్తూరు సర్వతో ముఖాభివృద్ధే.. తమ ప్రధమ కర్తవ్యంగా గుర్తెరిగి..,అహర్నిశలు శ్రమిస్తున్నట్టు ఎంపీ , ఎమ్మెల్యే చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో నగర మేయర్



కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ సీనియర్ నేతలు కాజూరు బాలాజీ, త్యాగరాజు, యువరాజుల నాయుడు, మాజీ కార్పొరేటర్ ఆనంద్ బాబు, కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి .సుష్మ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు

ముఖ్యఅతిథిగా మార్క్ ఫెడ్ డైరెక్టర్ .....
ఆనేపు రామకృష్ణ నాయుడు
ఘనంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో
ఆత్మీయ సమావేశం .



**బూర్జ: ( ప్రజా జ్యోతి)** మండలంలో గల అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. గురువారం అల్లెన గ్రామంలో యుపి స్కూల్ లో 6, 7 ,8 వ తరగతి విద్యార్థులు పాలవలస జడ్పీ హైస్కూల్లో విలీనం చేయడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంపించేది లేదని అల్లెనలో మాత్రమే యూపీ స్కూల్ కొనసాగించాలని తల్లిదండ్రులు ఎంఈవోలు ఎన్. శ్యామసుందర్రావు, బి. ధనుంజయరావుపై నిలదీస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి సుష్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఏపీ మార్క్ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరచాలన్నారు. ఆటల పోటీల్లో పాల్గొన్న ప్రతిభ కనబరిచిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. చిన్న లంకాం ప్రాథమిక పాఠశాలలో దాతలు గుండప్రసాద్ రావు భార్య భర్తలు కుమారుడు సాయి వంశీ పేరున సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన కంప్యూటర్, ప్రింటర్ తదితర వస్తువులు పాఠశాలకు( వితరణ) అందజేయడంతో ఎంఈఓ బి ధనుంజయ్ రావు ,హెచ్ఎం సీతరాజు తదితర ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్. తిరుపతిరావు, తహసీల్దార్ వై. వి పద్మావతి ,మాజీ ఎమ్మెల్సీ పీరికట్ల విశ్వప్రసాదరావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది , నాయకులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన


ప్రజా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు
సమస్యలు తెలుసుకునేందుకే తొలి అడుగు కార్యక్రమం
ఎమ్మెల్యే కూన రవికుమార్



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో సుపరిపాలన నడుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పొందూరు మండలం లోలుగు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి అందించిన అభివృద్ధి , సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల లో.ఏడాది కాలంలోనే అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏడాది లోనే రాష్ట్టానికి రాజధాని నిర్మాణం , పోలవరం ప్రాజెక్ట్ , వైజాగ్ స్టీల్ ప్లాంట్ స్థిరీకరణ ,ఎన్నో అభివృద్ధి , సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. విజన్ ఉన్న నాయకుడు రాష్ట్టానికి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో ఆంధ్ర రాష్ట్టాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్టాన్ని తిరిగి గాడిలోపెట్టేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , మాజీ ఏ.ఎం సి చైర్మెన్ అన్నెపు రాము , పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభోపవేతంగా షిరిడి సాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం
బాబా వారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** సనాతన సాంప్రదాయంలో గురు పౌర్ణమి వేడుకలకు అత్యంత ప్రత్యేకత ఉంది.అంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్న గురుపౌర్ణమి వేడుకలు పొందూరు మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రముఖ ప్రసిద్ధి గాంచిన షిరిడి సాయి బాబా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ మేరకు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో వెలసీయున్న శ్రీ షిరిడి సాయి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు .తెల్లవారుజామున కాగడ హారతిలో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం సాయి సేవకులు వి ధనలక్ష్మీ ,నాగుల వలస వారిచే బాబా వారికి ప్రత్యేకపూజలు ,పంచామృత అభిషేకాలు,సత్యవ్రతాలు , అమ్ముల సాంబ శివ రావు రచించిన బాబా జీవిత పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయి సేవకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటితో పాటు సాయంత్రం సమయాన మేళ తాళాలతో బాబా ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం లో గురుపౌర్ణమి వేడుకలు

**గుంతకల్లు జులై 10 (ప్రజా జ్యోతి):**కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు గురువారం గురు పౌర్ణమి వ్యాస పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకు లు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించడం పట్టణ మహిళలు వారిచే విష్ణు సహస్ర పారాయణాలు చేయడం జరిగినది.అనంతరం అర్చకులు రాకేష్ స్వామి మాట్లాడుతూ గురు పౌర్ణమి అందరికీ శుభాలు కలగాలని సకాలంలో వర్షాలు పాడిపంట లు అన్ని సమృద్ధిగా పండి ప్రజలందరూ అష్ట ఆయురా రోగ్యాలతో ఉండాలని స్వామి అమ్మ వారి దివ్య అనుగ్రహానికి పాత్రులు కావాలని జిల్లా పట్టణ పల్లె ప్రజలందరికీ తెలియజేయడమే మనగా దేవస్థానంలో ఎక్కడలేని ప్రత్యేక రాశులు నక్షత్రాలు ఉన్న దేవస్థానం మరియు నక్షత్ర రాశు దోషాలు ఏవైనా మనలో ఉంటే శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శనం అనంతరం దోష నివారణ జరుగుతుందన్నారు.ఇది భక్తులకు మనందరి భాగ్యంగా భావించాలని ఆలయాన్ని సందర్శించాలని మరి మరి కోరుచూ సర్వేజనా సుఖినోభ వంతు ఆలయ ధర్మకర్తలు తలారి పరశురాముడు మాట్లాడుతూ భక్తులందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ గురువు కన్నా మించినది జగతిలో ఏదీ లేదు గురువు కన్నా అధికమైనటు వంటి వారు ప్రపంచంలో లేరు గురుబ్రహ్మ గురు విష్ణుహు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్తు పరబ్రహ్మ వేనమః గురు పౌర్ణమి అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ, గురువారం నిత్యాన్న ప్రసాదం వితరణ నందు నగదు రూపంలో చెల్లించి భాగస్వా మ్యులైన వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఇది అందరి దేవాలయం అందరూ ఆహ్వాని తులే అని తెలియ చేస్తున్నా ము,ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి మాట్లాడు తూ శ్రీ మహా విష్ణువు మహా లక్ష్మి దేవి దివి నుండి భువికి మన



అందరి కోసం సమస్త జీవ కోటి ప్రాణుల సంరక్షణ కోసం కొలువైన కోవెల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి మందిరం భూలోకంలో వెలిసి న వైకుంఠనాతని దర్శించి మన జన్మ ధన్యం చేసుకోవా లని దర్శనానికి రండి దర్శిం చండి తరించాలని కోరుచున్నా ము,భక్తులు మహిళలు ఆలయ కమిటీ నిత్య అన్న ప్రసాద సేవకులు పాల్గొనడం జరిగినది.

# శ్రీ శృంగేరి శంకరమఠంలో గురు పౌర్ణమి

ఆకట్టుకున్న శతావధాని భరత్ శర్మ ప్రవచనం

**జూలై 10 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** గురు అనుగ్రహం వలన భగవంతుడు సైతం ప్రసన్నుడౌతాడని, గురువును సేవించడం చేత సకలపాపాలు తొలగిపోతాయని, ఎటువంటి విద్య అయినా గురుముఖతః నేర్చుకుంటేనే దాని సంపూర్ణఫలితం కలుగుతుందని శతావధాని, ప్రవచన కర్త భరత్ శర్మ తెలియజేసారు. తిరుపతి శ్రీ కోదండ రామలయ ఉత్తరమడ వీధిలో గల జగద్గురు శ్రీ శృంగేరి శంకరమఠంలో గురు పౌర్ణమి సందర్భంగా గురువారం సాయంత్రం శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం, అనంతరం శతావధాని, ప్రవచనకర్త ఉప్పలధడియం భరత్ శర్మ చే గురు ప్రాముఖ్యము పై ప్రవచనం నిర్వహించారు. ప్రవచనకర్త ఉప్పలధడియం భరత్ శర్మ గారిచే గురుమాహాత్మ్యం, గురువును సేవించడం ద్వారా కలిగే ఫలితం, వేదవ్యాస మహర్షి గొప్పదనం, శిష్యులు గురువులను గౌరవించవలసిన తీరు, శృంగేరి పీఠ జగద్గురువుల పరంపర వైభవం, దేవీభాగవతంలో గురువైభవాన్ని తెలిపే వృత్తాంతం మొదలైన విశేషాలను ప్రవచించారు. జగద్గురు శ్రీ భారతీతీర్థ స్వామి, శ్రీ విధుశేఖర భారతి స్వామి వార్ల ఆశీస్సులతో, ధర్మాధికారి రాళ్లపల్లి రామ్మూర్తి ఆధ్వర్యంలో శ్రీ శృంగేరి శంకరమఠం తిరుపతి శాఖాధ్యక్షులు జి యల్ మనోహర్, మేనేజర్ నడింపల్లి కృష్ణ పర్యవేక్షణలో శ్రీసత్యనారాయణ స్వామి వారి వ్రతం మరియు శతావధాని, ప్రవచనకర్త ఉప్పలధడియం భరత్ శర్మచే "గురు పౌర్ణమి ప్రాముఖ్యము" ప్రవచనం కార్యక్రమాలు ఆహుతులలో ఆధ్యాత్మిక చింతనను, భక్తి భావాన్ని ఇనుమడింపజేశాయి. గురు పౌర్ణమి కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని గురు



కృపకు పాత్రులయ్యారు, ఈ కార్యక్రమంలో జగద్గురు శ్రీ శృంగేరి శంకరమఠం తిరుపతి శాఖ సభ్యులు కే కృష్ణమూర్తి, కే పూర్ణచంద్రరావు, సురభి మురళి, తిరుత్తణి కృష్ణారెడ్డి, సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి కే ఎన్ రాజా పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు నగర కమిటీ కార్యాలయం ఏర్పాటు

**గుంతకల్లు జూలై 10 (ప్రజా జ్యోతి):** అనంతపురం నగరంలో గురువారం భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు ) నగర కమిటీ నూతన కార్యాలయమును శ్రీకంఠం సర్కిల్ ముందర వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీద్ వ్యవహరించినారు.ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిలుగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్,జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం,బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూష ణం, మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పసులూరు ఓబులేసు, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్య క్షులు పెద్దన్న, న్యాయ సామాజిక వేదిక జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప, ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిపాలనలో కార్మిక వర్గం మీద ఉక్కు పాదాన్ని మోపి కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు,బహుళ జాతి కంపెనీలకు అనుకూల మైన నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వస్తున్నాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కార్మికులకు పనిగంటలు పెంచడానికి ప్రయత్నించడం ఇన్ఫోసిస్, ఎల్ ఎన్ టి యు యాజమా న్యం వారు పని పెంచాలని కోరడం కార్మికుల శ్రమని మరింత దోచుకోవాలని ప్రభుత్వాలను కోరడం జరిగినది.వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కార్మికులు ముక్తకంఠముతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరే కించడం జరుగుతున్నది. అనంతపురం నగరంలో అసంఘటిత కార్మికులకు సంబంధించిన సమస్యల మీద ఆ వర్గాల కార్మికులతో నిరంత రం సంబంధాలను ఏర్పాటు చేసుకొని వారి సమస్యల మీద ఉద్యమాలను నిర్మిస్తుం దని మాట్లాడడం జరిగినది. ఇంకా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షు లు చంద్ర చర్ల హరి,విద్యార్థి నిరుద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు రామన్న,హమాలీ యూనియన్ నాయకులు



లింగమయ్య,రాంరెడ్డి ఆంధ్రప్ర దేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లోకేష్ సురేష్,కుల నిర్మూలన పోరాట సంఘం జిల్లా నాయకులు ఓబులయ్య.ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు జిలాన్ తదితరులు మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కమిటీ సభ్యులు, నరసప్ప ఓబులమ్మ కుమార్ నాగభూషణం సరోజమ్మ, నాగరత్న,దాదుబీ, రామాంజనే యులు,సత్తార్,రాందాస్, నారాయణ తదితరులు పాల్గొనడం జరిగినది.

# జిన్నూరులో భక్తులతో కిట కిటలాడిన రమణ ఆశ్రమం.

రమణ సత్సంగీకులు నాన్నను దర్శించుకున్న భక్తులు.

**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 10.** గురు పౌర్ణమి సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరులోని శ్రీ రమణ ఆశ్రమం గురువారం పశ్చిమగోదావరి పరిసర జిల్లాల నుండి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. ఆశ్రమంలోని రమణ భగవానునికి భక్తులు పూజలు జరిపారు. రమణ ఆశ్రమం ఎదురుగా నిర్మించిన మందిరంలోని సద్గురు నాన్న విగ్రహాన్ని సందర్శించి పండ్లు పుష్పాలు సమర్పించారు. ఆశ్రమం ఆవరణలో ఉన్న అరుణాచలం కొండ, చుట్టూ ఉన్న జ్యోతిర్లింగాలను భక్తులు దర్శించుకుని పూజలు జరిపారు.ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వేత్త సద్గురు నాన్న భక్తురాలు హైదరాబాద్ నుండి వచ్చిన ఉష రమణ భగవానుని ప్రవచనాలను, ఆధ్యాత్మికవేత్త నాన్న ప్రవచనాలను ఉపదేశించారు. ఉష ప్రవచనాలు చెబుతూ నేను చాలా మంచితనంతో ఉంటున్నాను నేను ఎవరికీ హాని కలిగించటం లేదు, నేను ఎంత మంచిగా ఉన్నా, నా బ్రతుకు నేను బ్రతుకుతున్నా సంఘం నుంచి విమర్శలు వస్తున్నాయి



నేను ఎందుకు ఇంత మంచిగా ఉండాలి అనుకుంటారు. శివుడు విషమని తెలిసినా విషాన్ని తన కంఠంలో దాచుకున్నాడు అదేవిధంగా నువ్వు భరించు. నీవు సంఘంలో ఎలా ఉన్నా నీ మంచితనం వలన నీ ప్రవర్తన వలన భగవంతుడి హృదయం లో స్థానం సంపాదించావు. నీ ప్రవర్తన మారితే, నీవు పతనమైతే భగవంతుడి హృదయంలో స్థానం కోల్పోతావు మన పట్ల అసూయపడే వారిని విమర్శించే వారిని పట్టించుకోకుండా భగవానుని తలుచుకుంటే ఏదైతే దుఃఖము ఉందో అది ఆనందంగా మారుతుంది అంటూ మూడు గంటల సేపు సాగిన ప్రవచనాలను భక్తులు ఎంతో



శ్రద్ధతో ఆలకించారు. ఈ సందర్భంగా ఆశ్రమంకు వచ్చిన భక్తులందరికీ ఆశ్రమం నిర్వాహకులు భోజనాలు ఏర్పాటు చేశారు. భక్తులందరికీ పండ్లు, సద్గురు నాన్న ప్రవచనాలతో కూడిన పుస్తకాలను పంచారు. ఆశ్రమం ఆవరణలోని అరుణాచలం కొండమీద జ్యోతి వెలిగించి భక్తులకు జ్యోతి దర్శనం కలిగించడంతో కార్యక్రమం ముగిసింది రమణాశ్రమం కమిటీ సభ్యులు స్థానిక రమణ భక్తులు ఆశ్రమం వద్దకు వచ్చిన భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కిర్లంపూడి మండలం నూతన బిజెపి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ రావడం జరిగింది. కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు ఈ సభకు అధ్యక్షత వహించి సమావేశం ప్రారంభించారు. దాట్ల కృష్ణ వర్మ మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయడానికి ఏ ఏ కార్యక్రమాలు చేయాలి చెప్పడం జరిగింది. సోమరాయణం పేట గ్రామంలో ఉన్న సమస్యలను చర్చించడం జరిగింది. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని చెప్పడం జరిగింది. సోమరాయణం పేట గ్రామంలో దాట్ల కృష్ణ వర్మ చేతుల మీదుగా 40 మంది కి కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశానికి గోనేడ ఎంపీటీసీ మెంబర్ బిజెపి నాయకులు అల్లు శివ రామకృష్ణ , పూర్వ అధ్యక్షులు యడాలి రాంబాబు ,కిర్లంపూడి మండల ప్రధాన కార్యదర్శిలు కంటా కాశీ విశ్వనాథం , ఐ వి వి సత్యనారాయణమూర్తి , ఉపాధ్యక్షులు కోనేటి శ్రీనివాసరావు , బుద్ధ పెద్ద కాపు , బోనగిరి కాశీ



విశ్వనాథం ,గోడే లక్ష్మి , మారిశెట్టి త్రిమూర్తులు , పెంటకోట సత్యనారాయణ, అతిగంశెట్టి సత్యనారాయణ, జగ్గంపేట మండలం అధ్యక్షులు రాము , బిజెపి సీనియర్ నాయకులు బాలిన వెంకటేశ్వరరావు , జోకా సత్తిబాబు , కన్వీనర్ బుద్ధ సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ఆడారి రామచంద్రరావు, బొద్దేటి చిన్నబ్బాయి, బొద్దేటి బాబురావు, పప్పల రాంబాబు, కోటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు , ప్రజలు పాల్గొనడం జరిగింది.

## తల్లిండ్రుల పాత్ర అత్యంత కీలకం

విద్యార్థుల ప్రగతి , ప్రవర్తన తెలుసుకునేందుకు పీటిఎం దోహదం చేస్తుంది

మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పిల్లల భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చెప్పే చదువు ఎంత ముఖ్యమో తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అంతే ముఖ్యమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ అన్నారు. పొందూరు మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లల భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు కంటే చదువులో ముందంజలో ఉండాలన్నారు. విద్యా శాఖా మంత్రిగా నారా లోకేష్ అనేక పథకాలను తీసుకువచ్చిన విద్యా రంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ , టీడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక ,ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## సత్యసాయి మందిరంలో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

బాబా నామ స్మరణతో మారుమ్రోగిన మందిరం

ఘనంగా పలువురు గురువులకు సన్మానం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం ఆగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ సత్యసాయి సేవా మందిరంలో కన్వీనర్ దున్న రాధాకృష్ణ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షిరిడి సాయి బాబా విగ్రహానికి శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ , శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు విశ్వనాథ శర్మ వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు , పంచామృత అభిషేకాలు నిర్వహించారు. బాబా ను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గురు పౌర్ణమి సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు రిటైర్డు ఉపాధ్యాయులు కోరుకొండ వెంకట్రావు , రిటైర్డు డిగ్రీ కళాశాల లెక్చరర్ వడగా మనోరమ ,రిటైర్డు ఉపాధ్యాయురాలు పసుపు రెడ్డి లక్ష్మీ కుమారి లను ఘనంగా సన్మానించారు

## పిల్లల్ని బాల్యంలోనే చిదిమేస్తున్న డ్రగ్స్ కు నో చెప్పాలి

ఎస్సై బోనగిరి రాజు







**కంచికచర్ల, జూలై 10 (ప్రజాజ్యోతి)** సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్ అంధకారమవుతుందని కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు తెలిపారు. కంచికచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో కంచికచర్ల ఎస్ ఐ బోనగిరి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లల్ని బాల్యంలోనే చిదిమేస్తున్న డ్రగ్స్ కు నో చెప్పాలంటూ పిలుపు ఇచ్చారు. డ్రగ్స్ ఒక వ్యక్తిని మాత్రమే కాదు కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని కూడా నాశనం చేస్తుందని, విద్యార్థులు తమ శక్తియుక్తులను మత్తు పదార్థాలకు అలవాటుపడి వృథా చేసుకోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి సమాజంలో గౌరవం లేకుండా పోతుందన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు, ఏ ఇతర దేశాలకు కూడా వెళ్లే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందన్నారు. మారకద్రవ్యాల నిరోధానికి పోలీసులు చేస్తున్న పోరాటంలో విద్యార్థులు యువత పాలుపంచుకోవాలని కోరారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ నిర్మూలన కార్యక్ర మంలో భాగస్వాములై ప్రజలందరినీ చైతన్యవంతులను చేయాలని ఎస్ ఐ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మనిషి జీవితాన్ని మార్చే శక్తి చదువుకు వుంది...

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు..

పేదరికం రూపుమాపేది విద్య

ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ సమావేశం



**బూర్జ జూలై 10 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోగలరని స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ అన్నారు. గురువారం ఓవి పేట మోడల్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. . ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ గారి నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, ఉచితంగా యూనిఫామ్, షూ లు అందిస్తున్నారని, చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు జీవితంలో కష్టాలను ఎదుర్కొనే శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. గురువులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com